1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 251 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 14 ఆగస్టు 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 251 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 14 August 2025 PAGES : 8 PRICE : 3/-

## నామినేటెడ్ పదవులు రానివారు నిరాశ చెందొద్దు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 13)



నామినేటెడ్ పదవులు రానివారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. భవిష్యత్తులో అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. పులివెందులలో 45 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచిందని.. దీన్ని చూసి వైకాపా ఓర్వలేకపోతోందన్నారు. రాయలసీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరతామని చెప్పారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని మంత్రి తెలిపారు.

# ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం వేసే ప్రసక్తే లేదు



- ఏపీని 'గ్రీన్ ఎనర్జీ కారిడార్'గా తీర్చిదిద్దుతామన్న చంద్రబాబు
- వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం వేయొద్దని అధికారులకు ఆదేశం
- ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలని కీలక సూచన
- పంపిణీ నష్టాలు, బహిరంగ మార్కెట్ కొనుగోళ్లు తగ్గించాలని స్పష్టం
- వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు వద్దని తేల్చిచెప్పిన ముఖ్యమంత్రి

2

## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి బాలకృష్ణ శంకుస్థాపన



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 13)

హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్.. రాజధాని అమరావతిలో అత్యాధునిక క్యాన్సర్ కేర్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. ఇందుకు సంబంధించిన భూమిపూజను తుళ్లూరు సమీపంలో బుధవారం ఉదయం సంస్థ ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నిర్వహించారు.

అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ.. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందన్నారు. తర్వాత కొన్ని అంధకార పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. అప్పటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. దీంతో ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టలేకపోయినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నేతృత్వంలో పనులు చేపట్టామన్నారు. ఇవాళ పండగ వాతావరణంలో పనులు ప్రారంభించినట్లు వివరించారు.

"క్యాన్సర్ ఆసుపత్రి లాభాపేక్ష కోసం కాదు. దాతల సహకారంతో ఆసుపత్రి నడుస్తోంది. రోగులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఎన్నో అవార్డులు వచ్చాయి. అత్యుత్తమ క్యాన్సర్ ఆసుపత్రిగా దేశంలో మంచి పేరు తెచ్చుకుంది. అత్యాధునిక క్యాన్సర్ వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందించాలని మా తల్లి బసవతారకం కోరిక. ఆమె కోరిక మేరకు అత్యున్నత వైద్యం అందిస్తున్నాం. అమరావతిలో క్యాన్సర్ ఆస్పత్రికి మొదటి విడతలో రూ.750 కోట్లు ఖర్చు చేస్తున్నాం. మొదటి విడత పనులు -మిగతా 2లో

## ఆక్వా రైతులకు సంపూర్ణ సహకారం ఉంటుంది

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 13)

చికెన్ వ్యర్థాలు చేపల చెరువులకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. బుధవారం మంత్రి అధ్యక్షతన ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని ఆక్వా కల్చర్ యూనిట్లు



తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. లైసెన్స్ జారీ ప్రక్రియను సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్లలలో కేజ్ కల్చర్ ద్వారా చేపల ఉత్పత్తి 5 లక్షల టన్నులుగా లక్ష్యం చేసుకోవాలన్నారు. రొయ్యల రైతులకు కూటమి ప్రభుత్వ నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఆక్వా రైతులకు మేలు జరిగేలా సుంకాల భారంపై సీఎంతో సంప్రదిస్తామని వెల్లడించారు. సుంకం తక్కువ ఉన్న దేశాలకు రొయ్యలు ఎగుమతి చేస్తే రైతులకు నష్టం వాటిల్లదని పేర్కొన్నారు.

## భారత్-రష్యా మైత్రి.. మాస్కోలో జైశంకర్, లావ్రోవ్ కీలక భేటీ

- మాస్కోలో జైశంకర్, లావ్రోవ్ భేటీకి రంగం సిద్ధం
- ఆగస్టు 21న జరగనున్న కీలక సమావేశం
- ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై చర్చలు
- ఇటీవలే ముగిసిన అజిత్ దోవల్ రష్యా పర్యటన
- కొనసాగుతున్న ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు
- భారత్‌కు రానున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 13)



భారత్, రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతోంది. ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి సమావేశాలు, పర్యటనలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, రష్యా విదేశాంగ మంత్రి -మిగతా 2లో

## భారత్ వెనక్కి తగ్గట్లేదు అమెరికా ట్రెజరీ కార్యదర్శి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 13)

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాల భారాన్ని మోపారు. ఈ విషయంపై తాజాగా అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ.. సుంకాలు విధించినప్పటికీ వాణిజ్య చర్చల విషయంలో భారత్ కాస్త కూడా వెనక్కి తగ్గడం లేదని అన్నారు. దీనివల్ల చర్చలు నెమ్మదిగా సాగుతున్నట్లు పేర్కొన్నారు. భారత్‌తో సహా స్విట్జర్లాండ్, ఇతర దేశాలతో పెద్ద పెద్ద వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరగబోతున్నాయని అన్నారు. అక్టోబర్ చివరి నాటికి న్యూదిల్లీ సహా అన్ని ముఖ్యమైన దేశాలతో చర్చలు ముగిసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా ట్రంప్ యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని ట్రంప్ హెచ్చరించినా భారత్ పట్టించుకోలేదు. దీంతో భారీగా సుంకాలు విధించారు. ఇప్పటికే 25% సుంకాలను విధించిన ఆయన.. దానిని 50 శాతానికి పెంచారు. ఆ 25 శాతం అదనపు సుంకాలు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే, ట్రంప్ టారిఫ్‌లకు భారత్ కూడా దీటుగా స్పందించింది. దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే తమకు ముఖ్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అవసరమైతే ఆ భారాన్ని తామే మోస్తామన్నారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య -మిగతా 2లో

## వీధి కుక్కలపై సుప్రీం తీర్పు.. పరిశీలిస్తానన్న సీజేఐ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 13)

దిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను



పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను -మిగతా 2లో

## కొత్త జిల్లాల ఏర్పాటుపై సమగ్రంగా చర్చిస్తాం: మంత్రి అనగాని

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 13)



గత ప్రభుత్వం జిల్లాల విభజన ప్రక్రియను అస్తవ్యస్తంగా చేసిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. సచివాలయంలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశం ముగిసిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.

"గత ప్రభుత్వం తొందరపాటు చర్యలు, ఒత్తిళ్లతో జిల్లాల విభజన ప్రజలకు అనుకూలంగా చేయలేదు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జీవోఎంను ఏర్పాటు చేసింది. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు వినతులిచ్చారు. ఆయా అంశాలపై సమావేశంలో చర్చించాం. -మిగతా 2లో

## పులివెందుల ప్రజలకు భయం పోయింది.. జగన్‌కు పట్టుకుంది



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 13)

పులివెందుల ప్రజలకు భయం పోయింది.. జగన్‌కు భయం పట్టుకుందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్రిక్తతలు సహజమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. "గతంలో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డిని సీబీఐ కూడా టచ్ చేయలేకపోయింది. అరెస్టు చేయడం సాధ్యం కాదని గతంలో నివేదికలు పంపారు. కానీ మా ప్రభుత్వంలో కానిస్టేబుల్ వెళ్లి అవినాష్‌రెడ్డిని అడ్డుకున్నారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారు. రేపు వచ్చే ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలి. అసెంబ్లీ ఫలితాలనే జగన్ ఇంకా స్వీకరించడం లేదు. ఓటమికి కారణాలు వెతుక్కోవడం వైకాపా నేతలకే చెల్లింది. పోలీసులు సరిగా పనిచేయడాన్ని ఆ పార్టీ భరించలేకపోతోంది. ఓట్ల చోరీకి మూలం వైకాపానే కదా. ఉరవకొండ, తిరుపతి, విశాఖ, పర్చూరును మర్చిపోయారా?మేం ప్రజలను నమ్ముకున్నాం.. మీరు దొంగ ఓట్లను నమ్ముకున్నారు" అని మంత్రి పయ్యావుల వ్యాఖ్యానించారు.

## పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు.. రీపోలింగ్‌ను బహిష్కరిస్తున్నాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 13)

పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా బుధవారం రెండు కేంద్రాల్లో నిర్వహిస్తున్న రీపోలింగ్‌ను -మిగతా 2లో

# ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం వేసే ప్రసక్తే లేదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 13)

ఆంధ్రప్రదేశ్‌ను 'గ్రీన్ ఎనర్జీ కారిడార్'గా తీర్చిదిద్దాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అదే సమయంలో, విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారులపై ఎలాంటి భారం మోపవద్దని ఆయన స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా, పెట్టుబడులు, ఛార్జీల తగ్గింపు వంటి కీలక అంశాలపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర విద్యుత్ రంగంలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. "భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, ఆ ప్రయోజనాలను ప్రజలకు అందించాలి," అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 8.9% పెరిగే అవకాశం ఉందని, ఈ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు.

ఛార్జీల భారం వద్దు.. ప్రత్యామ్నాయ ఆదాయంపై దృష్టి

వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం వేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పిన సీఎం, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్‌కో ఆధీనంలో ఉన్న ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌ను లీజుకు ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం సంపాదించవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని అంచనా వేశారు. బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించాలని, యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.80కి పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎస్ విజయానంద్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.

నష్టాలు తగ్గించి.. కొనుగోళ్లు నియంత్రించాలి

రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలను గణనీయంగా తగ్గించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫీడర్లను సమర్థవంతంగా నిర్వహించడం, స్థానికంగా ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను అక్కడే వినియోగించడం ద్వారా ట్రాన్స్‌మిషన్ నష్టాలను అరికట్టవచ్చని అన్నారు. గతంలో తాను ప్రవేశపెట్టిన ఎనర్జీ ఆడిటింగ్ విధానాన్ని మళ్లీ అమలు చేసి విద్యుత్ చౌర్యాన్ని, నష్టాలను గుర్తించాలని సూచించారు. పెరిగే డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు విద్యుత్ కొనుగోళ్లకు బదులుగా 'పవర్ స్వాపింగ్' వంటి విధానాలను అనుసరించాలని తెలిపారు.

సౌర, పవన విద్యుత్‌కు పెద్దపీట

థర్మల్ విద్యుత్ యూనిట్‌కు రూ.5 నుంచి రూ.6 ఖర్చవుతుండగా, పవన విద్యుత్‌కు కేవలం రూ.4.6 మాత్రమే వ్యయం అవుతోందని సీఎం గుర్తుచేశారు. రాష్ట్రంలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తికి అవకాశాలున్నాయని, ఆ దిశగా ప్రాజెక్టులను ప్రోత్సహించాలని అన్నారు. రాయలసీమలో పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టులకు విస్తృత అవకాశాలున్నాయని పేర్కొన్నారు. పీఎం-సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని వేగవంతం చేయాలని, ప్రతి నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ పథకం పురోగతిపై ప్రతినెలా తానే స్వయంగా సమీక్షిస్తానని స్పష్టం చేశారు.

అలాగే, వ్యవసాయానికి ఎక్కడా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని సీఎం చంద్రబాబు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. పాతబడిన విద్యుత్ లైన్లను గుర్తించి, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు 'ప్రెడిక్టివ్ మెయింటెనెన్స్' టెక్నాలజీని వాడాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

మొదటి పేజీ తరువాయి

## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి బాలకృష్ణ శంకుస్థాపన

2028 కల్లా పూర్తి చేసి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తాం" అని బాలకృష్ణ తెలిపారు.

రెండు దశల్లో నిర్మాణం..

రాజధానిలో 21 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న క్యాన్సర్ కేర్ క్యాంపస్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధనతోపాటు.. రోగుల సంరక్షణకు ఎక్స్‌లెన్సీ సెంటర్ అందుబాటులోకి తెస్తారు. తొలి దశలో 500 పడకల సామర్థ్యంతో విస్తృత శ్రేణి ఆంకాలజీ సేవలు అందిస్తారు. రూ.750 కోట్ల పెట్టుబడితో మౌలిక సదుపాయాలు, అధునాతన పరికరాలు సమకూరుస్తారు. వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స తదితర ప్రక్రియలకు ఇంటిగ్రేటెడ్ కేర్ మోడల్‌తో ఏర్పాటుచేసి.. 2028 నాటికి శస్త్రచికిత్సలు ప్రారంభించాలని భావిస్తున్నారు. రెండో దశలో పడకల స్థాయి వెయ్యికి పెంచుతారు. ప్రత్యేక విభాగాలు, పరిశోధన విభాగాల ఏర్పాటు, క్లిష్టమైన, అధునాతన క్యాన్సర్ కేసులకు ప్రాంతీయ రిఫరల్ కేంద్రంగా దీనిని తీర్చిదిద్దుతారు.

## భారత్-రష్యా మైత్రి.. మాస్కోలో జైశంకర్, లావ్రోవ్ కీలక భేటీ

సెర్గీ లావ్రోవ్ మధ్య మరో కీలక భేటీ జరగనుంది.

ఈ నెల ఆగస్టు 21న మాస్కోలో వీరిద్దరూ సమావేశం కానున్నారు. ఈ విషయాన్ని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం అధికారికంగా ధృవీకరించింది. ద్వైపాక్షిక ఎజెండాలోని ముఖ్యమైన అంశాలతో పాటు, అంతర్జాతీయ వేదికలపై సహకారం గురించి ఇరువురు నేతలు చర్చిస్తారని ఒక ప్రకటనలో తెలిపింది.

ఇటీవల భారత జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ మాస్కోలో పర్యటించిన కొద్ది రోజులకే ఈ సమావేశం జరగనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. తన పర్యటనలో దోవల్... రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగు, ఇతర ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు.

గత కొంతకాలంగా జైశంకర్, లావ్రోవ్ పలు వేదికలపై సమావేశమవుతూనే ఉన్నారు. గత నెలలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా, జూలై 15న జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా కూడా వీరిద్దరూ చర్చలు జరిపారు. పశ్చిమాసియా, బ్రిక్స్, ఎస్సీఓ వంటి అంశాలతో పాటు ద్వైపాక్షిక సహకారంపై మంతనాలు జరిపారు.

ఈ ఏడాది మార్చి 7న భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సైతం మాస్కోలో పర్యటించి రష్యా డిప్యూటీ విదేశాంగ మంత్రితో సంప్రదింపులు జరిపారు. ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయిలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిని సమీక్షించారు.

ఇదిలా ఉండగా, ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించే అవకాశం ఉంది. ఇరు దేశాల నేతల మధ్య వార్షిక సమావేశాల సంప్రదాయాన్ని కొనసాగించేందుకు ఈ పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి.

## భారత్ వెనక్కి తగ్గట్లేదు అమెరికా ట్రెజరీ కార్యదర్శి

సంబంధాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ న్యూఢిల్లీతో పూర్తిస్థాయి చర్చల్లో పాల్గొంటామని అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి టామీ పిగోట్ ఇప్పటికే స్పష్టం చేశారు.

అమెరికా పెంచిన సుంకాలు అమల్లోకి రాకముందే ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి భారత్ చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల నిమిత్తం ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అక్కడ వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్‌తో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## వీధి కుక్కలపై సుప్రీం తీర్పు.. పరిశీలిస్తానన్న సీజేఐ

షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. దిల్లీ లో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది.

వీధి కుక్కలపై సుప్రీం తీర్పు ఓ వెనకడుగు

సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. "దిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో దిల్లీ ప్రభుత్వం ఉందా?" అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ (%ష్ట్రబినీతిజి స్త్రబిదీఖినీరి%) వ్యాఖ్యానించారు. "వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనది" అని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్ధార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు.

## కొత్త జిల్లాల ఏర్పాటుపై సమగ్రంగా చర్చిస్తాం మంత్రి అనగాని

ఈనెల 29, 30 తేదీల్లో మంత్రులం రెండు గ్రూపులుగా విడిపోయి జిల్లాల్లో పర్యటిస్తాం. 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సమావేశం ఏర్పాటు చేస్తాం. ప్రజా ప్రతినిధులు, ప్రజలతో సమావేశమై వినతులు స్వీకరిస్తాం. సెప్టెంబర్ 2 నాటికి గ్రీవెన్స్ పూర్తి చేస్తాం. ఇవాళ్టి నుంచి ప్రజలు తమ వినతులను ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇవ్వవచ్చు.

అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి సీఎం చంద్రబాబుకు నివేదిక ఇస్తాం. మంత్రివర్గంలో చర్చించిన తర్వాత సీఎం తుది నిర్ణయం తీసుకుంటారు. డిసెంబర్ చివరి నాటికి సరిహద్దుల మార్పుల ప్రక్రియ పూర్తి చేస్తాం. జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్ సరిహద్దులను మాత్రమే మేం మార్చగలం. నియోజకవర్గాల్లో మార్పులు చేర్పులను ప్రస్తుతం చేయడం లేదు. కొత్త జిల్లాల ఏర్పాటుపైనా సమగ్రంగా చర్చిస్తాం. జిల్లా కేంద్రాలు చాలా దూరంగా ఉండటం వల్ల ప్రజలు కష్టాలు పడుతున్నారు. కొన్ని ప్రాంతాలు జిల్లా కేంద్రానికి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. పరిపాలనా సౌలభ్యమే మాకు ముఖ్యం. ప్రజలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటాం. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, పోలవరం ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తాం" అని మంత్రి వివరించారు.

## పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు.. రీపోలింగ్‌ను బహిష్కరిస్తున్నాం

బహిష్కరిస్తున్నట్లు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. "తెదేపా నాయకులు మంగళవారం జరిగిన పోలింగ్‌లో అన్ని బూత్‌ల్లోను అక్రమాలకు పాల్పడ్డారు. వాటిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాం. కోర్టు తెదేపా వారిని సంజాయిషీ కోరనుంది. దీనికి ఆ పార్టీ నేతలు అన్ని కేంద్రాల్లో పోలింగ్ సరళి సవ్యంగా జరిగిందని సమాధానం చెప్పేందుకు సిద్ధమవుతున్నారు. రెండు కేంద్రాల్లో మాత్రమే పోలింగ్ సరిగ్గా జరగకపోవడంతో రీపోలింగ్ నిర్వహించామని కోర్టుకు వెల్లడించే అవకాశముంది. అందుకే ఈ రీపోలింగ్ చేపట్టారు. తెదేపా పన్నిన ట్రాప్‌లో మేం పడబోము. కాబట్టి ఈ రీపోలింగ్‌ను బహిష్కరిస్తున్నాం. పులివెందులలోని మొత్తం 15 పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాల ఆధ్వర్యంలో రీపోలింగ్ నిర్వహిస్తే మేం తప్పకుండా పోటీ చేస్తాం" అని అవినాష్‌రెడ్డి అన్నారు.

%పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని 3, 14 పోలింగ్ కేంద్రాల్లో నేడు రీపోలింగ్ జరుగుతోంది. ఈ కేంద్రాల పరిధిలో మొత్తం వెయ్యి మంది ఓటర్లు ఉన్నారు.

## పాడి రైతులకు బోనస్ పంపిణీ






(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, ఆగస్టు 13)

పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి సంఘం డైరీ కృషి చేస్తుందని వినుకొండ సంఘం డెయిరీ డైరెక్టర్ గడపూడి ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డెయిరీ మేనేజర్ మక్కెన జానకి రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బుధవారం ములకలూరు గ్రామంలో పాడి రైతులకు 8 లక్షల రూపాయలు బోనస్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సంఘం డెయిరీ అర్జించిన లాభాల్లో సంగం ఉన్నతకి పాడుపడుతున్న పాల ఉత్పత్తిదారులకు బోనస్ రూపంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. సంఘండెయిరీ ద్వారా సబ్సిడీపై పశుదానా, ఇతర సామాగ్రి అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కంచర్ల వెంకటస్వామి, జిల్లామూడి వెంకట్రావు, సూపర్వైజర్ గంటా కిరణ్, వేతన కార్యదర్శులు కంచర్ల సుబ్బరామయ్య, కావూరి వెంకటరావు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## మల్లవరం దేవస్థానానికి పవిత్రాలు సమర్పణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)

మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి బుధవారం శ్రీగిరి దేవస్థానం పక్షాన పవిత్రాలమాలలను సమర్పించడంతో పాటు దేవస్థానం ప్రధాన అర్చకులు నారాయణం వెంకటాచార్యులును సత్కరించారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నడుమ సుదీర్ఘ కాలంగా ఆధ్యాత్మిక పరంగా ఉన్న అనుబంధాన్ని ఆమె గుర్తు చేసారు. శ్రీగిరి దేవస్థానం పక్షాన మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పవిత్రాలమాలలను సమర్పించిన శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణికి ధర్మకర్తల మండలి ప్రతినిధులకు మల్లవరం దేవస్థానం ప్రధాన అర్చకులు నారాయణం వెంకటాచార్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లవరం దేవస్థానం అర్చకులు నారాయణం రాజశేఖరాచార్యులు, శ్రీగిరి దేవస్థానం ప్రధాన అర్చకులు ప్రద్యుమ్న కుమార్, అర్చకులు రంగ స్వామి అయ్యర్,వేద పండితులు పి భాను ప్రకాష్ శర్మ, శనగవరపు రవి తేజ, తదితరులు పాల్గొన్నారు.

## 'దర్గామిట్ట కతలు" పుస్తకం ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 13)

సాహితీ ప్రియులైన మిత్రులు ఒకచోట కలుసుకోవడానికి, నచ్చిన పుస్తకాల గురించి మాట్లాడుకోవడానికి, స్వీయ రచనలను మిత్రులతో పంచుకోవడానికి ఏర్పాటైన సాహితీ వేదిక "అనేక " "అనేక " సాహితీ వేదిక రెండవ సమావేశం ఈ నెల 13వ తేదీ బుధవారం సాయంత్రం 6 గం.లకు మార్కాపురంలోని శ్రీవిద్య కోచింగ్ సెంటర్ లో జరిగింది. ఈ సమావేశంలో మహమ్మద్ ఖదీర్ బాబు రచించిన "దర్గామిట్ట కతలు" పుస్తకాన్ని పవని భానుచంద్రమూర్తి పరిచయం చేశారు. ఆరుద్ర శతజయంతి సంవత్సరం సందర్భంగా "కూనలమ్మ పదాలు" విశేషాలను మంత్రి కృష్ణమోహన్ ముచ్చటించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఒద్దుల రవి రవిశేఖర్ రెడ్డి, ఎస్వీ సుబ్బారెడ్డి, చక్కిలం శ్రీధర్, మంత్రి రవి కుమార్, రఫీ తదితరులు పాల్గొన్నారు. అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## తీవ్ర మోసాలు చేసిన కంపెనీల పై చర్యల గురించి మాగుంట ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)

గత 5 సంవత్సరాలలో తీవ్ర మోసాలు చేసిన కంపెనీలపై సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు వారు చేసిన దర్యాప్తులు, మోసాలు, విలువ, తీలుసుకున్న చర్యల మరియు శిక్షల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్పోరేట్ వ్యవహారాలు మరియు రోడ్డు రవాణా - జాతీయ రహదారులు మంత్రిత్వ శాఖల సహాయక మంత్రి, హర్ష్ మల్హోత్రా సమాధానమిస్తూ తీవ్ర మోసాలు చేసిన కంపెనీలకు సంబంధించి దేశంలో 2020-21 లో 94 కేసులు, 2021-22 లో 95 కేసులు, 2022-23 లో 83 కేసులు 2023-24 లో 70 కేసులు మరియు 2024-25 లో 61 కేసులు ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు దర్యాప్తులోవున్నాయని , సంబంధిత అధికారి ప్రాసిక్యూషన్ పిర్యాదులు ఆమోదంపై ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు దర్యాప్తులు చేస్తుందని తెలిపారు. 2020-21 లో 7 కేసులు, 2021-22 లో 13 కేసులు, 2022-23 లో 19 కేసులు 2023-18 లో 70 కేసులు మరియు 2024-25 లో 22 కేసుల దర్యాప్తులు పూర్తికాగా, వరుసగా 7, 5, 6, 7, 3, 2 కేసులపై తీర్పులు ఇవ్వడం, శిక్షలు విధించడం జరిగిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com

3 | 14.08.25
గురువారం



# ఉడా ఛైర్మన్ షేక్ రియాజ్‌కు శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)

ఒంగోలు అభివృద్ధి కమిటీ (ఉడా) ఛైర్మన్ గా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక రవిప్రియ (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# కృష్ణా నది వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉన్నాం

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 13)



కృష్ణా నది వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. పర్యావరణ విపత్తుల నిర్వహణపై హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, సిసిఎల్‌ఏ కమిషనర్ జయలక్ష్మి బుధవారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. కృష్ణానదిలోకి వరద నీరు చేరుతుందని, ప్రకాశం బ్యారేజ్ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తుందని, భారీ వర్షాలు హెచ్చరిక నేపథ్యంలో నది పరివాహక ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ నష్టం జరగరాదని, పశు మరణాలు లేకుండా కలెక్టర్లు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి హెచ్చరికలు చేయాలన్నారు. పునరావాస కేంద్రాలు గుర్తించి ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. భారీ వర్షాల సమాచారంతో సముద్రంలోకి మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశామని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జిల్లాలో పరిస్థితిపై రాష్ట్ర హోం శాఖ మంత్రికి వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. సముద్రంలోకి మత్స్యకారులను వేటకు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. వరద విపత్తును ఎదుర్కోవడానికి నెల రోజుల నుంచి సమావేశాలతో సూక్ష్మ ప్రణాళిక రూపొందించి, అన్ని చర్యలకు సిద్ధంగా ఉన్నామన్నారు. గతేడాది అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తుగా అధికారులకు అవగాహన, శిక్షణలను ఇచ్చామన్నారు. మంగళవారం నాటికి బాపట్ల జిల్లాలో 80 మిల్లీమీటర్ల వర్షపాతం (అనగా 8 సెంటీమీటర్లు) నమోదయిందని, వర్షాలతో 50 వేల ఎకరాలు నీట మునిగాయన్నారు. బుధవారం రాత్రికి (తరువాయి 4లో...)

# బీ అలర్ట్..!

## భారీ వర్షాల హెచ్చరికలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తం

## అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్

## కలెక్టరేట్లో 1077 నంబరుతో కంట్రోల్ రూమ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)



రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టము జరగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ దిశగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా బుధవారం తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలు, కూలిపోయే అవకాశం ఉన్న పాత ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. చిన్నారులు, మహిళలు, గర్భిణులు, వృద్ధులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె చెప్పారు. స్థానికంగా ఉన్న కాలువలు, వాగులు, వంకలు, ఇతర నీటి వనరులు ఉధృతంగా ప్రవహిస్తున్న చోట అటువైపుగా వెళ్లకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వీఆర్ఏ, వీఆర్వోలను ఆయా ప్రాంతాలలో కాపలాగా ఉంచాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల ఉన్నతాధికారులకు కూడా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ దిశగా క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైనా, సహాయం అవసరమైనా ప్రజలు వెంటనే జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చేలా కలెక్టరేట్లో 1077 టోల్ ఫ్రీ నెంబరుతో ఈ నెల 16వ తేదీ వరకు 24 గంటలూ పని చేసేలా ప్రత్యేక కంట్రోల్ రూమును కూడా ఏర్పాటు చేశారు. రెవిన్యూ, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, వైద్య, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూములో షిఫ్టులు వారీగా పని చేసేలా విధులను కేటాయించారు. ఇదేవిధంగా మండల, డివిజన్ల స్థాయిలోనూ కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# నూతన దంపతులకు ఆశీర్వచనాలు అందించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 13)

పొదిలి పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ్ సదన్ నందు బుధవారం గునుపూడి మధుసూదన్‌రావు, వెంకట పద్మావతి దంపతుల కుమార్తె త్రినయని, వెంకట సాయి శ్రీ చంద్ వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు హాజరై నూతన దంపతులకు వేది ఆశీర్వచనాలు అందించి (తరువాయి 4లో...)

# హత్యకేసులో ముద్దాయి అరెస్టు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 13)

హత్య కేసులో ముద్దాయిని 24 గంటల్లోనే అరెస్టు చేసినట్లు మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. మార్కాపురం పట్టణంలోని రద్దీ బస్టాండ్‌లో ఈ నెల 12వ తేదీ ఉదయం నిశ్శబ్దం. ఒక్కసారిగా కేకలతో దద్దరిల్లింది. మైదుకూరు వెళ్లే బస్సులో కూర్చున్న బండి బాపిరెడ్డి ముఖంపై ఒక్కసారిగా ఎర్ర కారం పొడి చిమ్మడంతో ప్రయాణికులు కంగారుపడ్డారు. కంట్లో కారం పడటంతో కళ్లను రుద్దుకుంటున్న బాపిరెడ్డి వైపు, చేతిలో మెరిసే కత్తి పట్టుకొని దూసుకువచ్చిన వ్యక్తిని చూసి ప్రయాణికులు భయంతో తికమకపడ్డారు. అతడే పాత కక్షతో దాడికి దిగిన కృష్ణపాటి వెంగళరెడ్డి.

**28 ఏళ్ళ క్రితం మొదలైన కక్షలు :** 1997లో మొదలైన ఈ కక్ష, రెండు దశాబ్దాలుగా రగులుతూనే ఉంది. ముండ్లమూరు మండలంలోని ఈదర గ్రామంలో జరిగిన గొడవ, బాంబు విసిరిన ఘటన, కోర్టులో సాక్ష్యం, ప్రతీకార దాడులు, చివరికి 2018లో నిందితుడి కుమారుడి హత్య ం ఇవన్నీ ఈ సంఘటన వెనుక నలుగుతున్న నేపథ్యం. తన కుమారుడిని కోల్పోయిన ఆవేదనతో, ఫిర్యాదుదారు కుటుంబంపై వెంగళరెడ్డి పెంచుకున్న కక్ష చివరికి హత్యాయత్నం వరకు వచ్చింది.

**కోర్టుకు హాజరు కానున్న బాపిరెడ్డి :** ఈనెల11వ తేదీ ఉదయం కోర్టుకు హాజరుకానున్న బాపిరెడ్డి మైదుకూరు బస్సులో ఎక్కుతాడని ముందే గమనించిన నిందితుడు, ముఖానికి గుడ్డ కట్టుకుని బస్సులోకి దూసుకొచ్చాడు. కారం చల్లిన వెంటనే కత్తితో పొడవబోతుండగా, బాపిరెడ్డి అప్రమత్తమై కిందికి దూకి పరుగెత్తాడు. కోపంతో వెంబడించిన వెంగళరెడ్డి, పట్టుకోలేక చివరికి కత్తిని అక్కడే వదిలి పారిపోయాడు. ఘటనపై బాపిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ప్రకాశం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆదేశాలతో మార్కాపురం డీఎస్పీ యు. నాగరాజు పర్యవేక్షణలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు, ఉపపరిశీలకుడు ఎం. సైదుబాబు, సిబ్బంది సహకారంతో దర్యాప్తు జరిపి, కేవలం 24 గంటల్లోనే ముద్దాయిని గుర్తించారు.

**24 గంటల్లోనే ముద్దాయి అరెస్టు :** ఈ నెల 12 వ తేదీ మధ్యాహ్నం మార్కాపురం కార్ స్టాండ్ వద్ద గమనిస్తున్న పోలీసులు, వెంగళరెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించగా, అతడు నేరాన్ని అంగీకరించాడు. వెంటనే కోర్టుకు హాజరుపరిచి రిమాండ్‌కు పంపారు. ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తిచేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ స్వయంగా అభినందించారు. "తక్షణ స్పందన, వేగవంతమైన దర్యాప్తు, ప్రజల భద్రత కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం" అని పోలీసుల సందేశం.

పాత కక్షలు ఎంత భయంకర రూపం దాల్చగలవో ఈ ఘటన మరోసారి చూపించింది.

# వైసీపీ ప్రభుత్వం జిల్లాల విభజన ప్రక్రియ అస్తవ్యస్తంగా చేపట్టింది

## నెల్లూరు జిల్లాలో ఉన్న కొండపి నియోజకవర్గంలోని పలు గ్రామాలను తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాలి

## మంత్రివర్గ ఉప సంఘాన్ని కోరిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

## మార్కాపురం జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను మంత్రివర్గ ఉపసంఘానికి వివరించిన మంత్రి డాక్టర్ స్వామి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 13)

గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల విభజన ప్రక్రియ అస్తవ్యస్తంగా చేపట్టిందని, నెల్లూరు జిల్లాలో ఉన్న కొండపి నియోజకవర్గంలోని పలు గ్రామాలను తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జిల్లాల పేర్లు, సరిహద్దులు మార్పులపై ఏర్పాటైన మంత్రుల కమిటీని కోరారు. బుధవారం నాడు వెలగపూడి (తరువాయి 4లో...)

# కృష్ణా నది వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉన్నాం





నాలుగు లక్షల క్యూసెక్కుల వరదనీరు కృష్ణానది నుంచి సముద్రంలోకి చేరుతుందన్నారు. అంతకుమించితే కొల్లూరు మండలంలోని మూడు గ్రామాలకు సంబంధాలు తెగిపోతాయన్నారు. రహదారులు నీట మునుగుతాయన్నారు. ఆ మూడు గ్రామాలలో 6వేల మంది జనాభా ఉండగా, అందులో 750 మంది వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలిపారు. వారిని తరలించడానికి వాహనాలు, బోట్లు సిద్ధం చేశామన్నారు. కృష్ణానది లంక గ్రామాల ప్రజలను యుద్ధ ప్రాతిపదికన బయటకు తరలించేందుకు ప్రణాళికతో సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. 21వ తేదీ నాటికి 7 లక్షల క్యూసెక్కులకు మించి వరద నీరు వస్తుందని రివర్ కన్సర్వేటర్ నుంచి అంచనాలు వేసినట్లు తెలిపారు. ఆ ప్రకారమే వరద వస్తే 13 నివాస ప్రాంతాలు, 30 వేల జనాభా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కనీసం 11 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందన్నారు. ఇందుకొరకు రేపల్లె ప్రాంతంలో వాహనాలు, బోట్లు సిద్ధంగా ఉంచామన్నారు. సహాయక చర్యలకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచామన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వైద్య సదుపాయాలు, తదితరమైనవి ఏర్పాట్లు చేయడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. ఒక సచివాలయం పరిధిలో 25 మంది ఉద్యోగులను, ఇద్దరు మండల స్థాయి అధికారులను అక్కడ విధులలో ఉంచేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. ప్రస్తుతం ఎస్ డి ఆర్ఎఫ్ బృందాలను కొల్లూరులో ఉంచడానికి చర్యలు తీసుకున్నామని మంత్రికి వివరించారు. ఏర్పాట్ల కొరకు ముందస్తుగా కొంత నిధులు అవసరమని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉడా చైర్మన్ షేక్ రియాజ్‌కు శుభాకాంక్షలు

మాల్‌లో షేక్ రియాజ్, కంది రవిశంకర్‌లను 24వ డివిజన్ జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో 24వ డివిజన్ నాయకులు తాళ్ళూరి సాయి కుమార్, కుంచాల శేఖర్, గోవిందు కోమలి, ఇతర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నూతన దంపతులకు ఆశీర్వచనాలు అందించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు పలువురు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు.



## వైసీపీ ప్రభుత్వం జిల్లాల విభజన ప్రక్రియ అస్తవ్యస్తంగా చేపట్టింది



సచివాలయంలో మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్య కుమార్ యాదవ్ లను కలిసి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వినతిపత్రం అందజేశారు. కొండపి నియోజకవర్గంలోని జరుగుమల్లి మండలం రామనాధపురం (ఎన్.వి.వి కండ్రిక) ఒక వీధి ప్రకాశం జిల్లా, మరొక వీధి పాలుకూరు పంచాయతీ నెల్లూరు జిల్లా పరిధిలో ఉందిని, దీనిని ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నందనవనంలో కలపాలని కోరారు. జరుగుమల్లి మండలంలోని యడ్లూరిపాడు మండల కేంద్రానికి చాలా దూరంలో ఉందని, దీనిని పొన్నలూరు మండలంలో కలపాలని కోరారు. ప్రకాశం జిల్లా ఏర్పాటు ఆవశ్యతను మంత్రి స్వామి వివరించారు. ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలుకు మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం పరిసర గ్రామాలు చాలా దూరంలో ఉన్నాయని, ఏదైనా పనుల మీద జిల్లా కేంద్రానికి ఈ ప్రాంత ప్రజలు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తే పశ్చిమ ప్రకాశం ప్రజలకు మేలు జరుగుందని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మంత్రివర్గ ఉపసంఘానికి తెలిపారు.

# విద్యాసంస్థల రక్షణ కొరకు సహకరించండి

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు ఏపి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ పి ప్రకాష్ బాబు విజ్ఞప్తి


**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)**


ఇటీవల కొన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల నిర్వహణలో విపరీత జోక్యం చేస్తూ పాఠశాల ప్రాంగణంలోకి చొరబడి అనుచిత వ్యాఖ్యలు, భౌతిక దాడులు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ ప్రత్యేకమైన ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. అందులో విద్యార్థులు, విద్యాలయ సిబ్బంది, పేరెంట్ టీచర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తప్ప ఇతరులెవరూ విద్యాలయాల ప్రాంగణంలోకి ప్రవేశించడం చట్టపరంగా నేరం అని తెలియచేస్తూ ఈ నిషేధిత ప్రాంగణంలో ప్రవేశిస్తే నాన్ బెయిలబుల్ నేరం క్రింద వారి పై కేసులు బనాయించాలని ఆదేశించటం జరిగింది.




విద్యాలయంలో రూల్స్ కు వ్యతిరేకంగా క్లాసులు నిర్వహిస్తున్నారని గాని ఇతర ఫిర్యాదులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం తప్ప నేరుగా వారు ఆయా విద్యాసంస్థలలో ప్రవేశించి చట్టాన్ని తమచేతులలోనికి తీసుకోవడం నేరమని స్పష్టంగా తెలియచేసివున్నారు. ఈ విషయం పై జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ని ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ స్కూల్స్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ప్రకాష్ బాబు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు గేరా అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి శివ కోటిరెడ్డి, ఇతర పాఠశాలల కరెస్పాండెంట్ లు కలసి ప్రస్తుత పాఠశాలల పరిస్థితి తెలియచేస్తూ వినతి పత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ స్పందిస్తూ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను, విద్యార్థి, ప్రజా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఉత్తర్వులలోని తీవ్రతను తెలియచేస్తానని తెలిపారు. అలాగే విద్యాసంస్థ అధినేతలు విద్యార్థులు సంఘవ్యతిరేక చర్యలకు పాల్పడకుండా చూడాలని, ఆడపిల్లలకు పూర్తి భద్రత కల్పిచాలని, అందుకు విద్యాసంస్థల యాజమాన్యాలు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. అందుకు కావలసిన సహకారాన్ని జిల్లా పోలీస్ శాఖ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ పి ప్రకాష్ బాబు, ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గేరా అజయ్ కుమార్, కార్యదర్శి కె శివకోటిరెడ్డిలతో పాటు జిల్లా మాజీ అధ్యక్షులు బొమ్మల శ్రీనివాసరావు, జాలిరెడ్డి, ఆత్మకూరి బ్రహ్మయ్య, ఒంగోలు యూనిట్ అధ్యక్షురాలు ఈవియస్ లక్ష్మి, ఇతర పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## తర్లుపాడు మండల సొసైటీ బ్యాంక్ చైర్మన్‌గా క్రాంతి కుమార్ సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు, సన్మానం





**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 13)**

మండల సొసైటీ బ్యాంక్ చైర్మన్‌గా కూటమి ప్రభుత్వం వెలుగు క్రాంతి కుమార్ ను నియమించడం పట్ల పలువురు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెలుగుక్రాంతి కుమార్ నియామకానికి సంపూర్ణ సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డికి, మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు . ఈ సందర్భంగా క్రాంతి కుమార్ పాత్రికేయులతో మాట్లాడుతూ నేను సామాన్య రైతు కుటుంబం లో పుట్టాన న్నా రు, దీంతో రైతుసోదరుల యొక్క సాధక, బాధకాలు తెలుసన్నారు. కూటమి నాయకులు నాకు కల్పించిన ఈ అవకాశాన్ని పదవిగా భావించకుండా, బాధ్యతగా స్వీకరించి వారి నమ్మకాన్ని వమ్ము కాని వ్వకుండా కూటమి ప్రభుత్వ సహాయ, సహకారాలతో రైతు సోదరుల అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తనకు సహకరించిన కూటమి నాయకులైన మార్కాపురం ఎమ్మెల్యే కందులనారాయణరెడ్డి, మార్కాపురం జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, చైర్మన్ సోదరుడు వెలుగు కాశీరావుకు, ఇతర నాయకులందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వెలుగుక్రాంతి కుమార్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇమ్మడి కాశీనాథ్ స్వగృహంలో ఆయనకు పూల మాలవేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, చైర్మన్ తండ్రి వెలుగు పుల్లారావు, గంజరపల్లి మహేష్ బాబు, కొండె బోయినసునీల్,గుంటూమోషే,విజయరావునరసింహారావు, పి శ్రీనివాసులు, మహానంది, భీమన బోయిన నాగయ్య, వన్నె బోయిన కాశయ్య, వెంకట నారాయణ, శ్రీను, వెంకటేశ్వర్లు, శివసింగ్, ఆరేపల్లి వెంకటేశ్వర్లు, జనసేన పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### వర్షాల దృష్ట్యా ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉండాలి తహసీల్దార్ చిరంజీవి




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 13)**

రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు పడుతున్నాయని, మండల అధికారులు అప్రమత్తంగా, ఉంటూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తహసీల్దార్ చిరంజీవి సూచించారు. అంతేగాక మార్కాపురం మండలంలోని పలు ప్రాంతాలలో కూడా వర్షాలు పడుతున్నాయని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకొని ఉండాలని, ఏమైనా సంఘటనలు జరిగినప్పుడు వెంటనే తమకు తెలియజేయాలని తహసీల్దార్ చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.

## పెద్దారవీడు ఎస్ఐగా సాంబశివయ్య




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 13)**

పెద్దారవీడు నూతన ఎస్సైగా సాంబశివయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో త్రిపురాంతకం, కొమరోలు ప్రాంతాలలో ఎస్సైగా సాంబశివయ్య బాధ్యతలు నిర్వహించారు. అంతకుముందు ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన అనిల్ కుమార్ ను జిల్లా ఎస్పీ దామోదర్ విఆర్ కు పంపిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నిధులు నిర్వహిస్తానని ఎస్ఐ సాంబశివయ్య అన్నారు.

# ప్రజాందోళనలు అణచాలని చూస్తే ప్రజా గ్రహం తప్పదు





**క్విట్ కార్పొరేషన్ - క్విట్ అగ్రికల్చర్**
**ర్యాలీ ప్రదర్శనను అడ్డుకున్న పోలీసులు**
**పోలీస్, ప్రభుత్వ చర్యల పై ఎస్ కెఎం, రైతు సంఘాల తీవ్ర నిరసన**
**ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడంపై నేతల కన్నెర్ర**
**నిర్భంధాలతో అణచివేతకు పాల్పడితే గత ప్రభుత్వంకు పట్టిన గతే**
**వ్యవసాయ కార్పొరేటీకరణ అత్యంత దుర్మార్గం**
**ఎస్‌కెఎం ధర్నాలో వక్తలు**

సమస్యలపై



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)**

ప్రజాందోళనలను అధికారబలంతో అణచివేయాలని చూస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని పలువురు నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శాంతియుతంగా రైతాంగ సమస్యపై చేపట్టిన ప్రదర్శనను 30 యాక్ట్ పేరున పోలీస్ అధికారులు అడ్డుకోవడం పట్ల నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన క్విట్ కార్పొరేషన్ క్విట్ అగ్రికల్చర్ ప్రదర్శనను ముందస్తు అనుమతి లేదన్న సాకుతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ చర్యలపట్ల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు అనుమతి ఉందా అని పలువురు ప్రశ్నించారు. జాతీయ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు సంఘ జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, ఏపి రైతు సంఘం, అఖిలభారత రైతుకూలి సంఘం, కిసాన్ కాంగ్రెస్, సిపిఎమ్, కాంగ్రెస్ పార్టీ, పలు ప్రజాసంఘాల నేతలు ట్రాక్టర్లు, మోటార్ బైకులు,జెండాలతో ప్రదర్శన చేపట్టడానికి ఉదయం పది గంటలకు మినీ స్టేడియం కు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న సీఐ లు వై నాగరాజు, ఎం వెంకటకృష్ణ, ఎం శ్రీనివాసరావు లు పోలీస్ సిబ్బంది తో మినీ స్టేడియం వద్దకు చేరుకుని ప్రదర్శన అడ్డుకున్నారు.జిల్లాలో 30 యాక్ట్ అమలుఉన్నందున ముందస్తు అనుమతి పొందాలని ప్రకటించారు. సమయభావం వల్ల అనుమతి పొందలేక పోయామని రైతు సమస్యల పై శాంతి యుతంగా చేపట్టే ర్యాలీ కి అనుమతించాలని కన్వీనర్ రంగారావు విజ్ఞప్తి చేశారు. ప్రదర్శనకు అనుమతించేది లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రాక్టర్లు ఇతర వాహనాలు చీజ్ చేస్తామని, నిరసన కారులను అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. దింతో ర్యాలీ ప్రదర్శనను ధర్నా కార్యక్రమంగా చేపట్టారు. ఈ సందర్భంగా చుండూరు రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2018లో ఇచ్చిన వ్యవసాయ హామీల అమలుకు చేపట్టిన ప్రదర్శనను పోలీసులు అడ్డుకోవడం దుశ్చర్యపేర్కొన్నారు. బిజెపి తన ఆశ్రిత వ్యాపార వర్గాలకు కొట్లాది రూపాయల సంపదను దోచిపెడుతుందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా సమస్యలపై రైతాంగ ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన కార్యక్రమాలను అడ్డగించటం దుర్మార్గం అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేతగా అరెస్ట్ అయినప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఘటనను ఖండించించింది తామేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన అక్రమ అరెస్టు ఖండించిన ప్రజాస్వామ్య వాదులపై నిరంకుశంగా వ్యవహరించటం పట్ల చంద్రబాబు సిగ్గుపడాలని హితవుపలికారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాలు సాగు భూములను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టి, అదే భూములు తనఖా పెట్టి లక్షల కోట్లు ఎగవేతకు పాల్పడిన కార్పొరేట్లకు రూ 16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన కేంద్రం రైతుల రుణాలను మాఫీ చేయలేదా అని ప్రశ్నించారు. రైతాంగం పండిన పంటకు గిట్టుబాటు ధర లభించక ఆత్మహత్యలకు పాల్పడుతుంటే గుడ్డి ప్రభుత్వం కళ్ళప్పగించి చోద్యం చూస్తుందని దుయ్యబట్టారు. స్వామినాధన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని కోరుతూ శాంతియుతంగా ప్రదర్శన చేపట్టిన తమపై పోలీసు యంత్రాంగాన్ని ప్రయోగించి ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నం చేస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. రైతు సంఘ జిల్లా అధ్యక్షులు(మల్లయ్య లింగం భవన్) హనుమారెడ్డి మాట్లాడుతూ డబల్ ఇంజన్ సర్కార్ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని దుయ్య బట్టారు. డేరా బాబా వంటి నేరస్తులకు 40 రోజుల్లో పెరోల్ ఇచ్చి,ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న ప్రజాసంఘాలపై ఉక్కు పాదం మోపటం దుర్మార్గమన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని కాపాడవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ల కప్పగించటం దుర్మార్గమన్నారు. ప్రజా ఉద్యమాలను అణిచివేసి ప్రజల నోళ్ళు నొక్కడం ఎంతోకాలం కొనసాగదని హెచ్చరించారు. రైతు కూలి సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కె లలిత కుమారి, ఎమ్మెస్ సాయి మాట్లాడుతూ 32 మంది ఆత్మాహుతి తో సాధించిన ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పరం చేయటం పట్ల తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద అనుకూల చర్యలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొండ్రగుంట సుబ్బారావు మాట్లాడుతూ దేశ ప్రజలకు ఆహార భద్రత కల్పిస్తున్న రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదని హితవు పలికారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరు జయంతి బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోపే వచ్చిన ప్రజాగ్రహం తట్టుకోలేని చంద్రబాబు ప్రజలపై ధమన కాండను ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. నిర్బంధాలతో ఐదేళ్లు పరిపాలన సాగించలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్కే సైదా మాట్లాడుతూ అధికార పార్టీ చర్యలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యలపై గళమెత్తేందుకు అధికార పక్షానికి ఒక నీతి ప్రతిపక్షాలకు ఒక నీతిగా పాలకవర్గం అనుసరిస్తుందని. అధికార పార్టీ చేపట్టే, కార్యకలాపాలకు 30వ యాక్ట్ వర్తించదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడంలో గొర్రెలు తినేవాడు పోయి బర్రెలు తినేవాడు వచ్చిన చందంగా ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు మాట్లాడుతూ దేశం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని, నేరస్తులకు దుర్మార్గులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచే ప్రజాస్వామ్యవాదులపై ఉక్కుపాగతం మోపుతుందని దుయ్యబట్టారు. దొడ్డి దారిన వ్యవసాయ చట్టాలను అమలుకు కేంద్రం చర్యలు చేపట్టినట్లు ఆయన ఆరోపించారు. నాడు జగన్మోహన్ రెడ్డి బినామీ విశ్వేశ్వర్‌రెడ్డికి కరేడు భూములు ఇచ్చేందుకు వ్యతిరేకించిన తెలుగుదేశం ఎన్నికల ముడుపులు పొంది 8348 ఎకరాలు ఇండోస్పోల్ పేర అత్యంత విలువైన సాగు భూములను కట్టబెడుతుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు సుబ్బారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య, రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు బెజవాడ శ్రీనివాసరావు, టి శ్రీకాంత్, కనపర్తి సుబ్బారావు, సిఐటియు నాయకులు రమేష్, వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి వక్ఫ్ భూముల్లో ఆక్రమణలు తొలగించండి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)**

పొదిలి ముస్లిమ్ పెద్దలు పొదిలి వక్ఫ్ భూముల ఆక్రమణల గురించి అధికారుల నుండి న్యాయం జరగనందున సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్దుల్ సత్తార్‌ని కలెక్టరేట్ వద్ద కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. సదరు అబ్దుల్ సత్తార్ ముస్లిమ్ బృందంతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసుకి అర్జీ ద్వారా సమస్యను ముస్లిమ్ పెద్దలు వివరించడం జరిగింది. డీఆర్ఓ స్పందిస్తూ వక్ఫ్ స్థలాలలో ముస్లిమేతరులు ఉండరాదని, వెంటనే ఖాళీ చేయాలని ఆదేశాలు ఇచ్చివున్నామని, ఆదేశాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించిన అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, భరోసా ఇచ్చారు. పొదిలి ముస్లిమ్ పెద్దలతో అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ ముస్లిమ్ స్థలాలలో ముస్లిమేతరులు ఎలా అక్రమించుకుంటారని, అధికారులు ఖాళీ చేయమని చెప్పినప్పటికిని ఖాళీ చేయక పోవడంలో మతలబు ఏమిటని ప్రశ్నించారు. వక్ఫ్ భూముల విషయంలో రెవెన్యూ, పోలీసు వారు లోపాయికారిగా వ్యవహరిస్తున్నారని, వక్ఫ్ భూ ములను కాపాడవలసిన వక్ఫ్ అధికారులు మౌనంవహించడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ఈ సమస్యపై అధికారులు స్పందించక పోతే ఉద్యమాల బాట పడతామని జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొదిలి మండలంలోని వక్ఫ్ భూములలోని ఆక్రమణలను తొలగించాలని అన్నింటికి కంచె ఏర్పాటు చేయాలని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీపీఐ రాష్ట్ర నాయకులు అబ్దుల్ సత్తార్, ఉమర్, మధర్ వలి, ఖాదర్ భాష, ఖలీల్, మహబూబ్, మజహర్, యాసిన్, సంధాని, తదితరులు పాల్గొన్నారు.



# వర్షాధారిత పంటల సాగు పై రైతులకు శిక్షణ



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 13)**

ఆముదాల పల్లి గ్రామంలో గ్రామంలో ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వర్షాదారిత పంటల సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రమేష్ రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సాగులో ఉన్నటువంటి పంటలైన కంది , సజ్జ, వరి పంటలపై రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా కంది సాగులో కంది పంట సాగు చేస్తున్న సమయంలో విత్తన శుద్ధి గురించి అదే విధంగా కంది సాగులో ఆశించుచున్న వెర్రి తెగులు నివారణ చర్యలు గురించి రైతులకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన సూచించడం జరిగింది అదే విధంగా పూత దశలో ఆశించే మరూక మచ్చలు పురుగు నివారణ గురించి కంది కాయ దశలో ఉన్నప్పుడు కాయ ఈగ వలన కలిగే నష్టాన్ని రైతులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా గత రెండు సంవత్సరాల నుండి వరి పంటలో ఉల్లికోడు తీవ్రత వరిలో ఎక్కువగా ఉందని రైతులు తెలియజేయడం జరిగింది



దానికి సంబంధించినటువంటి నివారణ చర్యలో భాగంగా ఒక ఎకరానికి కార్బోఫ్యూరడాన్ 3జి గుళికలను 10 కేజీలు చొప్పున వాడి ఆ పురుగునివారించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సహాయ వసాయ సంచాలకులు, దర్శి వారు కే బాలాజీ నాయక్ గారు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ లో రైతులు ముఖ్యంగా సాగు చేస్తున్నటువంటి కంది పంటకు క్రాఫ్ ఇన్సూరెన్స్ నమోదు చేయించుకోవాల్సిందిగా రైతులను కోరడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి పొదిలి దేవి రెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్నటువంటి గ్రామ సహాయకులను సంప్రదించి సాగులో ఉన్నటువంటి ప్రతి పంటను రైతులు సహకరించి ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా రైతులను కోరారు. పొదిలి మండల ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమశాఖ అధికారి ధనలక్ష్మి, పాండురంగారెడ్డి మాట్లాడుతూ వారి శాఖల వారీగా ఉన్న అన్ని పథకాల గురించి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బాషా, పశు వర్ధక సహాయకులు ఆత్మ నాగభూషణం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# షేక్ రియాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు వెలుగోలు కాశీ విశ్వనాథ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)**

ఒంగోలులోని రవి ప్రియ మాల్లో ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా నియమితులైన షేక్ రియాజ్‌ను మార్కాపురం నియోజకవర్గ జనసేన నాయకులు వెలుగోలు కాశీ విశ్వనాథ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**కమ్యూనిస్టు పార్టీల బలోపేతంతోనే దేశంలో పేదల ఆర్థిక పరిస్థితులు బలోపేతం**

**దొంగలకు, ఆర్థిక నేరగాళ్లకు రక్షణ కల్పిస్తున్న కేంద్రం**

**లాల్, నీల్ కలయిక ఆవశ్యం**

**మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య**

**రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన గుజ్జుల ఈశ్వరయ్య**






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)**

ఈ నెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ సిపిఐ 100 వసంతాలను పురస్కరించుకొని ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కే నారాయణ, తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏపీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఒంగోలులో నిర్వహించే రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఒంగోలు కళా ఉత్సవాలు పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వెయ్యి మంది కళాకారులు, 100 పాటలతో, 100 గొంతుకలతో, 100 కళారూపాలతో, 100 డప్పులతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జీవన వైవిధ్యాన్ని దర్పణం పట్టేలా కళాకారులు గ్రామీణ కళారూపాలతో అలరించనునట్లు పేర్కొన్నారు. నేటి సాంఘిక జీవన విధానానికి, జీవన పరిస్థితులకు, మాదిగ టెక్నాలజీ నేపథ్యంలో వస్తున్న అశ్లీలతకు ప్రత్యామ్నాయంగా ప్రజా సంస్కృతిని నిర్మించటమే ధ్యేయంగా సిపిఐ రాష్ట్ర మహాసభలు ఆలోచన చేసి ఈ కళా ఉత్సవాలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. 23వ తేదీన భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటాయని తెలిపారు. ఈ బహిరంగ సభకు శ్రమజీవులు, సంపద సృష్టికర్తలు, కార్మికులు, కర్షకులు, పేదలు, విద్యార్థులు, యువజనులు, బడుగు బలహీనవర్గాల ప్రజలు, దళితులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, అలాగే రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలను ప్రభావితం చేసే చట్టసభలలో ప్రజా పక్షాన నిలిచే ప్రజా ప్రతినిధులు లేకపోవడం విచారించదగ్గ విషయం అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం జనాభా ప్రాతిపదికన దామాషా ప్రకారం ఎన్నికల ప్రక్రియను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని 20 రాజకీయ పార్టీలకు సంబంధించిన 300 మంది ఎంపీలు దేశ సంపదను దోచుకునే వారికి కాపలా కాసే వారిలా ఉన్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కొల్లగొట్టే వారికి రక్షణ కవచంలా నిలుస్తుంది అన్నారు. దేశ సంపదను దోచుకున్న నీరం మోడీ, సౌరవ్ మోడీ, లలిత్ మోడీ లాంటి కేడి మోడీలను సురక్షితంగా దేశాలు దాటించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2047 నాటికి దేశాన్ని వికసిత భారత్ గా, పేదరికం లేని దేశాన్నిగా మారుస్తానని దేశ ప్రజలకు మోడీ హామీ ఇచ్చారన్నారు. అయితే అందుకు అనుకూలంగా పాలన స్వాగతం లేదన్నారు. ఢిల్లీలో రైతాంగ ఉద్యమం సందర్భంగా 750 మంది రైతులు చనిపోయిన తర్వాత ప్రధాని మోడీ పార్లమెంట్ సాక్షిగా నల్ల 3 వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేసేందుకు ముందుకు వస్తున్నట్టు రాతపూర్వకంగా హామీ ఇచ్చారు అన్నారు. అయితే వాటిలో ఒకటి ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. దేశాన్ని దోచుకునే కార్పొరేట్ శక్తులు నేడు దేశ రాజకీయాలను శాసిస్తున్నాయన్నారు. అధికారంలో ఉన్న పార్టీలు దేశంలోని సహజ సంపదను, ఖనిజాలను, అడవులను, భూగర్భ సంపదను కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తున్నారన్నారు. దేశంలో వామపక్షాలు బలపడితేనే దేశంలోని పేదల ఆర్థిక పరిస్థితులు కూడా బాగుపడతాయన్నారు. దేశంలోని వామపక్షాలు,అంబేద్కరిస్టులు, గిరిజనులు, ఆదివాసీలు, మావోయిస్టులు, పేద వర్గాలు, ముస్లిం మైనార్టీలు ఐక్యంగా లాల్, నీల్ జెండా కిందికి వచ్చినప్పుడే దేశంలో పేద ప్రజల అభ్యున్నతి పురోగతిస్తుందన్నారు. రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు కూడా వికసిత ఏపీ అంటూ పి ఫోర్ ద్వారా కార్పొరేట్లు పేద కుటుంబాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు అన్నారు. అయితే కార్పొరేట్ శక్తుల చరిత్రలో దేశంలోని సహజ సంపదను దోచుకోవటం, శ్రామికుల చెమటను తమ ఆర్థిక వనరుగా వినియోగించుకోవడం తప్ప పేదలను ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటనలు కేవలం మీడియాకే పరిమితం అవుతాయని ఎద్దేవా చేశారు. ఆర్థిక మూలాలలోకి, సామాజిక మూలాలలోకి వెళ్లకుండా దేశంలోని పేదరికం నిర్మూలించడం సాధ్యమయ్యే పని కాదు అన్నారు. చంద్రబాబు నాయుడు నాడు బోగస్ కంపెనీలు అంటూ విమర్శించిన కంపెనీలకు నేడు కరేడు వద్ద 8400 ఎకరాలను కట్ట పెట్టడం దుర్మార్గమన్నారు. అలాగే విశాఖలో 99 పైసలకే రూ. 420 కోట్లు విలువచేసే ఎకరా భూమి కట్టబెడుతున్నారన్నారు. అలాగే సూట్ కేస్ కంపెనీలకు మూడు నుండి నాలుగు పంటలు పండే వందల ఎకరాలను దోచిపెడుతున్నారన్నారు. 53వేల ఎకరాలలో అమరావతి నిర్మాణం అని చెప్పి నేడు లక్ష ఎకరాలను సేకరిస్తున్నారు. కేవలం 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును అభివృద్ధి చేయకుండా 33 కిలోమీటర్ల దూరంలో ఉండే భూమిలో ఎయిర్పోర్ట్ నిర్మించేందుకు 56 ఎకరాలను సేకరిస్తున్నారు. మదనపల్లిలో హేచారి లలో ఎయిర్పోర్ట్ నిర్మించి దొంగ బాబా రాందేవ్ బాబాకు కట్ట పెట్టేందుకు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు..

# కమర్షియల్ ట్యాక్స్ శాఖ అధికారులతో సమావేశం


**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)**



జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉదయం కమర్షియల్ ట్యాక్స్ శాఖ ,ఇతర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశంలో కమర్షియల్ ట్యాక్స్ శాఖ , ఇతర ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెంపొందించేందుకు చర్యలు చర్చించబడ్డాయి. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా క్రింది అంశాలపై జిల్లా అధికారులకు సూచనలు ఇచ్చారు. రూ.40 లక్షల టర్నోవర్ (వస్తువుల విషయంలో), రూ.20 లక్షల టర్నోవర్ (సేవల విషయంలో) దాటిన వ్యాపార సంస్థలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. అటువంటి వ్యాపార సంస్థల సమాచారం కమర్షియల్ ట్యాక్స్ శాఖకు అందించాల్సిందిగా సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ జిల్లా రిజిస్ట్రార్, రెవెన్యూ అధికారులు, పన్ను బకాయిదారుల ఆస్తుల వివరాలను కమర్షియల్ ట్యాక్స్ శాఖకు అందించాలని సూచించారు. అలాగే, పన్ను ఎగవేతదారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. రూ.2.5 లక్షల విలువను మించిన సరఫరా ఒప్పందాలపై టీడీఎస్ మినహాయించి జీఎస్టీఆర్ 7 ద్వారా ప్రభుత్వానికి చెల్లించాల్సిందిగా సూచించారు. జిల్లాలోని డ్రాయింగ్‌లను డిస్బర్స్మెంట్ అధికారులతో టీడీఎస్‌పై అవగాహన సమావేశం నిర్వహించాలని సూచించారు. గ్రానైట్, ఇతర సరుకుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రవాణా, మైనింగ్ శాఖలు కమర్షియల్ ట్యాక్స్ శాఖతో సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. కాంట్రాక్టర్లు డీజిల్ను స్థానికంగా ప్రామాణిక షెడ్యూల్ రేట్ల ప్రకారం కొనుగోలు చేయాలని, తద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పన్ను ఆదాయం కాపాడబడుతుందని సూచించారు. ఇంజనీరింగ్ అధికారులకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని కోరారు. రూ.10 లక్షల వార్షిక టర్నోవర్ దాటిన వ్యాపార సంస్థలు, డాక్టర్లు, ఆర్కిటెక్టులు వంటి ప్రొఫెషనల్స్ ప్రొఫెషన్ ట్యాక్స్ చెల్లించాల్సిందిగా సూచించారు. అలాగే, నెలకు రూ.15,000 కంటే ఎక్కువ జీతం పొందుతున్న ఉద్యోగులు కూడా ప్రొఫెషన్ ట్యాక్స్ చెల్లించాల్సిందిగా పేర్కొన్నారు. వ్యాపార సంస్థల సమాచారం కమర్షియల్ ట్యాక్స్ శాఖకు అందించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్ వై కిరణ్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ స్టేట్ ఎం సత్య ప్రకాష్ ఒంగోలు-1, ఒంగోలు-2 సర్కిళ్ల అసిస్టెంట్ కమిషనర్లు, డిడి మైన్స్ రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, డిటిసి సుశీల, ఏపిసిపిడిసిఎల్, ఇరిగేషన్ శాఖల ఎస్ఈలు వెంకటేశ్వర రావు, వరలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి పద్మశ్రీ, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస్‌రావు, తదితరులు హాజరయ్యారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఏపి రాష్ట్ర మారటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య




**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 13)**

కొండపి మండలం కట్టుబడివారిపాలెం గ్రామం నందు గోరంట్ల రాఘవులు - సుబ్బరత్తమ్మ ల కుమారుడు అభిరామ్ - మౌనిక ల వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఏపి రాష్ట్ర మారటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వివాహ వేడుకల్లో ఏపి మారటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య





**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఆగస్టు 13)**

మండలంలోని రామాయపాలెం గ్రామంలో మలసాని నాగేశ్వరరావు, అరుణల కుమారుడు సుధీర్ కుమార్, మనీషల వివాహం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఏపి రాష్ట్ర మారటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య నూతన దంపతులకు ఆశీర్వచనాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొదిలి మండలంలో పొలం పిలుస్తోంది







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 13)**

మండలంలోని ఆముదాలపల్లి, అన్నవరం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సాగులో ఉన్నటువంటి అన్ని పంటలకు సంబంధించినటువంటి ఈ పంట నమోదు చేయించుకోవాలని రైతును కోరడం జరిగింది. అదే విధంగా కౌలుకు సాగు చేసుకునే ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం, కార్డ్స్ తీసుకోవాలని తెలిపారు. ఈ పంట సాగు హక్కు పత్రాలను గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందాలని, కౌలు కార్డు ఉపయోగాలు ఈ పంట నమోదు, అతివృష్టి అనావృష్టి సమయంలలో పంట నష్టపరిహారం ఇన్సూరెన్, అదేవిధంగా పం పండించిన పంటలను మద్దతు ధర కి అమ్ముకోవడానికి, సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందడానికి ఈ పంట సాగు హక్కు పత్రాలుపత్రం ఉపయోగపడుతుంది అని వివరించారు. ధనలక్ష్మి హెచ్ ఇ ఓ ఉద్యాన శాఖ నుంచి అమలు అవుతున్న పథకాల గురించి వివరించడం జరిగింది. కూరగాయలు సాగు చేస్తున్న రైతులు కి హెక్టారు కి 24,000 రూపాయలు మరియు పూల సాగు కి హెక్టారు కీ 20,000 రూపాయలు అలాగే పండ్ల తోటలకి 40% రాయితీ లభిస్తుంది. రెండు సంవత్సరాలు మెయింటనెస్ ఇవ్వడం జరుగుతుంది ఒక హెక్టారు లో వివరాలు మామిడి రూ.30,000, జామ రూ.48,000, బత్తాయి, నిమ్మ, దానిమ్మ రూ.30,000, బొప్పాయి రూ.18,000, నీటి కుంటలు 20-20-3 మీటర్స్ సైజుకి రూ.75,000 రాయితీ లభిస్తుంది. సమగ్ర పంట కోత అనంతరం నిర్వహణ కింద ప్యాక్ హౌస్, మినిమల్ ప్రొసీసెసింగ్ యూనిట్స్, కోల్డ్ రూమ్స్, ఉన్నాయి అని తెలిపారు. ఉద్యాన యాంత్రికరణ పథకంలో భాగంగా తైవాన్ స్ప్రేయర్స్ అందుబాటులో ఉన్నాయి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల పై అలిగి...
# ఇల్లు వదలిన ఇద్దరు మైనర్ బాలికలు


### 24 గంటల్లో బాలికల ఆచూకీ లభ్యం
### అదృశ్యం కేసును చేధించిన పోలీసులు



**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఆగస్టు 13)** స్థానిక జెడ్ పి హైస్కూల్ నందు ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం కేసు నమోదైన 24 గంటలు గడవకమునుపే వేటపాలెం పోలీసులు చేదించారు. వేటపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో నివాసము ఉంటున్న స్నేహితులైన ఇద్దరు మైనర్ బాలికలు చదువుపై ఆసక్తి లేక పోవడంతో వారి తల్లిదండ్రులు చదువుకోమని మందలించినందున సోమవారం ఉదయం ఇద్దరు బాలికలు యధావిధిగా స్కూలుకి వెళుతున్నామని తమ తల్లిదండ్రులకు చెప్పి ఇరువురు ఇంటి నుండి వెళ్లిపోయారు. ఆ రోజు సాయంత్రం అయినా స్కూల్ నుండి ఇరువురు బాలికలు ఇంటికి చేరుకోనందున బాలికల తల్లిదండ్రులు స్కూల్ నందు, స్నేహితులను విచారించగా స్కూల్ కి ఇరువురు కూడా హాజరు కాలేదని తెలియడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వారి ఆచూకీ దొరకనందున అదే రోజు రాత్రి వేటపాలెం పోలీసులను ఆశ్రయించారు. బాలికలు అదృశ్యం అయినట్టు కేసు నమోదు చేసిన వేటపాలెం పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి.జనార్ధన్ మైనర్ బాలికలు తప్పిపోయిన విషయం పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచనల మేరకు, ఐదు స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి బాలికల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చీరాల డీఎస్పీ ఎండి. మొయిన్ పర్యవేక్షణలో చీరాల రూరల్ సీఐ పి.శేషగిరిరావు ఆధ్వర్యంలో జిల్లా ఐటీ కోర్ టీం సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని కనిపించకుండా పోయిన మైనర్ బాలికల ఆచూకి కొరకు గాలింపు జరిపి ఇద్దరు మైనర్ బాలికలు గుంటూరులోని రైల్వే స్టేషన్ పరిసరాలలో ఉన్నట్టు గుర్తించి 24 గంటల లోపు వారి ఆచూకి కనిపెట్టి ఇద్దరు మైనర్ బాలికలను వేటపాలెం మండల మేజిస్ట్రేట్ సమక్షంలో బుధవారం ఉదయం హాజరు పరిచినట్లు ఎస్సై పి.జనార్ధన్ పేర్కొన్నారు. అనంతరం పోలీసులు మైన బాలికలకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీస్ విచారణలో అదృశ్యం అయిన ఇద్దరు మైనర్ బాలికలు చిన్ననాటి స్నేహితులని, వారు ఇద్దరూ వేటపాలెం జెడ్ పి హైస్కూల్ లో ఇంటర్మీడియట్ చదువుతూ చదువుపై శ్రద్ధ లేనందున వారి తల్లిదండ్రులు మందలించగా అలిగి ఇంటి నుండి వెళ్లిపోయినట్లు సిఐ పి.శేషగిరిరావు మీడియాకి తెలిపారు. బాలికల అదృశ్యం కేసును చేధించి, మైనర్ బాలికలను తల్లి తండ్రులకు అప్పగించటంలో కృషి చేసిన చీరాల డిఎస్పి, చీరాల రూరల్ సీఐ, వేటపాలెం ఎస్సై, ఇంకొల్లు ఎస్ఐ జి.సురేష్, ఎండి మొయిన్, జిల్లా ఐటీ కోర్ టీం, స్పెషల్ టీం సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

# జిల్లాలోని అన్ని రిజిస్టర్ స్కాన్ సెంటర్స్‌ను తనిఖీ చేయాలి

### జిల్లా రెవిన్యూ అధికారి బి ఓబులేసు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)** ప్రకాశం జిల్లాలోని పి.సి.పి.యాన్.డి.టి. యాక్ట్ జిల్లా స్థాయి మల్టి మెంబెర్ అప్రొప్రైట్ అధారిటీ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశమునకు జిల్లా రెవిన్యూ అధికారి పి. ఓబులేసు ఆధ్వర్యములో నిర్వహించడమైనది ఈ సమావేశమును ఉదేశించి జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రిజిస్టర్ స్కాన్ సెంటర్స్ ను విధిగా తనిఖీ చేయవలెనని ఎవరు అయినను పి.సి.పి.యాన్.డి.టి. చట్టాన్ని ఉల్లంఘించినచో వారిపై కఠినమైన చెర్యలు తీసుకొనబడును అని ఆదేశించినారు గర్భస్థ శిశువును కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని తెలిపినారు డాక్టర్ టి. వెంకటేశ్వర్లు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ జిల్లాలో పి.సి.పి.యాన్.డి.టి. చట్టాన్ని పఠిష్టంగా అమలుపరుస్తున్నామని ఎవరు అయినను చట్టంకు వ్యతిరేకముగా స్కాన్ సెంటర్స్ నిర్వహించినట్లు అయితే వారిపై కఠినచెర్యలు తీసుకొనబడుదును అని తెలిపారు. డాక్టర్ శ్రావణ్ కుమార్ జిల్లా పి.సి.పి.యాన్.డి.టి. నోడల్ అధికారి మాట్లాడుతూ జిల్లాలో అమలు అవుతున్న పి.సి.పి.యాన్.డి.టి. చట్టంకి సంబదించిన అన్ని వివరములను సమావేశములో తెలియపరచినారు జిల్లాలో అన్ని స్కాన్ సెంటర్స్ ప్రవేట్ ఆసుపత్రులలో ఆచరణ ప్రణాళిక ప్రకారం తనిఖీలు నిర్వహిసున్నామని ఎవరు అయినను అనుమతి స్కాన్ సెంటర్స్ ప్రవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు తముకు తెలిసిన వెంటనే తగు చర్యలు తీసుకొనబడును అనితెలిపినారు ముఖ్యముగా వైద్య ఆరోగ్యశాఖ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ పోలీస్ మరియు రెవిన్యూ శాఖలు సమన్వయముతో పనిచేసి పి.సి.పి.యాన్.డి.టి. చట్టాన్ని ప్రతిష్ఠముగా అమలుచేయవలెన్ని తెలిపినారు షేక్ ఇబ్రహీం షరీఫ్ జిల్లా జడ్జ్ మాట్లాడుతూ పి.సి.పి.యాన్.డి.టి. చట్టంకు సంబదించిన అవగాహనా కార్యక్రములను అన్ని గ్రామములలో నిర్వహించవలెనన్నీ తెలిపినారు అవసరమైన పోస్టర్స్ ఫ్లెక్స్ లను అన్ని ప్రభుత్వ కార్యాలములు జనసమర్ధం గల ప్రదేశములలో ప్రదర్శించాలని తెలిపినారు అన్ని స్కాన్ సెంటర్స్ లలో పి.సి.పి.యాన్.డి.టి. చట్టం కి సంబదించిన అన్ని రికార్డ్సు లను రిజిస్టర్స్ లను, అర్హులయిన సిబ్బంది ద్వారా నిర్వహించవలెనని తెలిపినారు ముఖ్యముగా ట్రైబల్ ప్రాంతములలో అవగాహనా కార్యక్రమాములు నిర్వహించవలెనని తెలిపారు. రమణకుమార్ డి.ఎస్.పి. మాట్లాడుతు ఎళ్లవేళ్ల పోలీస్ వారి సహాయ సహకారములు ఉంటాయియని తెలిపినారు సర్డ్స్ యన్.జి.ఓ. సంస్థ ప్రతినిధి డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ అన్ని స్కాన్ కేంద్రములలో డాక్టర్స్ వివరములు లింగ నిర్ధారణకు సంబంధించిన పట్టికను ప్రజలకు కనపడే విధముగా ప్రదర్శించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రవేట్ బాలికల పాఠశాలలో పి.సి.పి.యాన్.డి.టి. చట్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యకర్మములో డాక్టర్ నబీవల్లి, జిల్లా మాస్ మీడియా అధికారి డి శ్రీనివాసులు. జిల్లా ఉప మాస్ మీడియా అధికారి సరోజిని పాల్గొన్నారు.

# స్కూల్‌కు ఎలక్ట్రికల్ స్కూల్ బెల్స్ అందజేసిన గోళ్ళ వీర వెంకట సుబ్బారావు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఆగస్టు 13)** ఆర్యవైశ్య ప్రముఖులు,విద్యా కమిటీ మాజీ చైర్మన్ గోళ్ళ వీర వెంకట సుబ్బారావు చేయూతతో అందించిన ఎలక్ట్రికల్ బెల్స్‌ను ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారి పి ఆంజనేయులు కస్తూర్బా ఉన్నత పాఠశాల, అంబేద్కర్ నగర్ నందు గల ప్రాథమిక పాఠశాలల్లో (స్పెషల్) బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక స్పృహ తో,విద్యాభివృద్ధికి సుబ్బరావు అనేక కార్యక్రమాలు చేస్తున్నారని,పాఠశాలలకు సంబంధించి ఏ చిన్న సహాయం అడిగిన సుబ్బారావు వెంటనే స్పందిస్తారని ఇప్పటికే ఎర్రగొండపాలెంలో వివిధ పాఠశాలలకు ఎలక్ట్రికల్ బెల్స్,విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు,ప్లేట్స్ వంటివి అందించారని,భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు చెయ్యాలని ఆకాంక్షించారు.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థుల సంబంధించిన అవసరాలను గుర్తించి తెలియజేస్తే తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి తిరుమలదేవి, అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ప్రధానోపాధ్యాయులు, చెన్నకేసవస్వామి ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యా శిక్షణ కేంద్రం ప్రారంభం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, ఆగస్టు 13)** మండలంలోని బోడపాడు గ్రామంలో గల చెంచు యానాది కుటుంబాల్లో గొప్ప సందడి జరిగింది. మార్కాపురం మండలం బోడపాడు గ్రామంలో గల దాదాపు 20 కుటుంబాలకు అందులో ఉన్నటువంటి పేద నిరక్షరాస్య కుటుంబాలలో ఉన్నటువంటి దాదాపు 35 మంది చిన్న బిడ్డలు సాయంకాలము ఉచిత విద్యా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేద విద్యార్థిని ,విద్యార్థులను హక్కున చేర్చుకున్న జీసస్ లవ్స్ మినిస్ట్రీస్, మార్కాపురం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ ఆహ్వానించడం జరిగింది. సబ్ కలెక్టర్ పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి చిన్న బిడ్డలను ఉద్దేశించి మాట్లాడుతూ మంచిగా చదివించాలని, ఎవరిని పనులకు పంపించరాదని, 18 సంవత్సరాల వయస్సు వరకు వారిని చక్కగా చదివించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని వారు తెలియజేశారు. బాల్య వివాహాలు చేయరాదనీ పిల్లలు చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని తెలియజేశారు. అనంతరం పేద పిల్లల కొరకు ఏర్పాటు చేసిన విద్యా శిక్షణ గదిని ప్రారంభించారు. పిల్లలకు కావలసిన విద్యా పరికరములన్నీ పిల్లలకు కావలసిన చెప్పులు, బ్లాక్ బోర్డు, విద్యుత్తుకు అవసరమైన వస్తువులను తానే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మేనేజర్ అశ్విని పాల్గొని పిల్లలు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని మంచి ఉద్యోగాలు సంపాదించుకొన వచ్చునని, తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ తీసుకొని క్రమముగా బడికి పంపించాలని సూచించారు. పేద విద్యార్థిని, విద్యార్థులకు నూతన వస్త్రముల కొరకు పదివేల రూపాయలను వారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తర్లుపాడు ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ పరిసరాలు మరియు వ్యక్తిగత శుభ్రత గురించి పిల్లలకు చక్కగా వివరించడం జరిగింది. ఆరోగ్య సూత్రాలను పాటించాలని తద్వారా వ్యాధులను దూరపరచుకో వచ్చునని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ శేఖర్ గుర్రం మాట్లాడుతూ ఈ పేద విద్యార్థులకు ప్రతి దినము సాయంకాలమున భోజనమును ఏర్పాటు చేసి అర్హత కలిగిన ఒక ఉపాధ్యాయురాలిని నియమించడం జరిగింది. అలాగే ఒక ఆయా ను ఏర్పాటు చేసి సంవత్సరం పాటుగా పిల్లలందరికీ నాణ్యమైన చదువు అలాగే మంచి పోషక విలువలు కలిగిన భోజనమును అందిస్తూ వారి యొక్క అభివృద్ధికి తోడ్పడుతానని వారు తెలియజేశారు. సబ్ కలెక్టర్ గారి యొక్క ఉదార స్వభావాన్ని కొనియాడారు. అలాగే ఎస్బిఐ మేనేజర్ అశ్వినికి అభినందనలు తెలిపారు. జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ట్రెజరర్ సునీత రూత్ బెన్ని చిన్న బిడ్డలందరికీ నూతన దుస్తులు పంచిపెట్టడం జరిగింది. అనంతరం అక్కడ ఉన్న పేద విద్యార్థులు వారి తల్లిదండ్రులు అందరికీ భోజనము సిద్ధపరిచారు. ఈ కార్యక్రమములో జేఎల్ఎం కోఆర్డినేటర్ ఎమ్మెస్ విజయ్ కుమార్ సూపర్వైజర్స్ ఏసన్న, ఓబులేసు, ఇమ్మానుయేలు, వెంకటస్వామి, ఆదాము, చెన్నయ్య, మత్తయ్య, యేసయ్య, ఆనందు, మహేష్, సుధాకర్ జేఎల్ఎం స్టాఫ్ దివ్య జ్యోతి, దివ్యరాణి పాల్గొన్నారు.



# కమ్మవారి అభివృద్ధికి తోడ్పడాలి

### కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)** రాష్ట్రంలో వెనకబడి ఉన్న పేద కమ్మవారి అభివృద్ధికి తోడ్పడాలని ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కమ్మవారి సేవా సమైక్య అధ్యక్షులు మండవ మురళీకృష్ణ కోరారు, నాదెండ్ల బ్రహ్మం చౌదరికి కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రభుత్వం ప్రకటించి సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 నుండి 2024 చాలా ఇబ్బందులకు ఎదుటి పార్టీ కోసం కష్టపడిన నిజమైన కార్యకర్తకు పదవి రావడం హర్షనీయమన్నారు, నాదెండ్ల బ్రహ్మం చౌదరి గారికి చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. సంఘ కార్యదర్శి హనుమంతరావు మాట్లాడుతూ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని అన్నారు. చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కష్టజీవి నిస్వార్థపరుడైన బ్రహ్మం చౌదరి గారికి పదవి కేటాయించడంపై అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పావులూరి బాపయ్య చౌదరి, భాస్కరరావు, బొడ్డపాటి వెంకట్, ఎం చౌదరి, జి. కిషోర్ పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేపట్టాలి

### జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)** ఆగస్టు 15న నిర్వహించబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్ గోపాల క్రిష్ణ, పోలీసు పరేడ్ గ్రౌండ్ ను సందర్శించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించి, ఆయా శాఖల అధికారులు నిర్వర్తించవలసిన విధులను వారికి వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. పోలీసు గౌరవ వందనం, కవాతు, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాట్లు, ఆహ్వానం, అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఉద్యోగులకు అందించే ప్రశంస పత్రాల విషయంలో కాలయాపన కాకుండా ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అభివృద్ధిని ప్రతిబింబించేలా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో శకటాలు, స్టాళ్ల ప్రదర్శన ఉండాలన్నారు. అదేవిధంగా జిల్లా సాధించిన ప్రగతిని వివరించేలా కూడా స్టాల్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. దేశభక్తిని చాటే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వర్షాలు పడుతున్నందున కార్యక్రమానికి ఎలాంటి అవరోధం కలగకుండా రెయిన్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని, కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్నాక్స్, తాగునీరు అందించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జాన్సన్, డ్వామా, డి ఆర్ డి ఏ పీడీలు జోసెఫ్ కుమార్, నారాయణ, డీఈవో కిరణ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి రవి కుమార్, డిడి మైన్స్ రాజశేఖర్, జిల్లా ఉద్యాన శాఖాధికారి గోపీచంద్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు
# వికలాంగుల హక్కుల వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ

### రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 13)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ప్రగతి పథంలో పయనింప జేసేందుకు మీరుచేస్తున్న అవిరళ కృషికి ఆంధ్ర రాష్ట్రంలోని 30 లక్షల మంది పైగాఉన్న దివ్యాంగుల తరపున ధన్యవాదాలు తెలుపు తున్నట్లు వికలాంగుల హక్కుల వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగుల పెన్షన్ మూడు వేల రూపాయల నుంచి 6000 రూపాయలు కు పెంచడం జరిగింది ,సూపర్ సిక్స్ లో భాగంగా వివిధ రకాల హామీలను నెరవేర్చేక్రమంలో ఆగస్టు 15 నుండి ఏపీఎస్ఆర్టీసీ అన్ని రకాల బస్సులలో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిడం హర్షనీయం. అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండడం సంతోషకరం. ఈసందర్భంగా మేము ఒకముఖ్యమైన విషయాన్ని మీదృష్టికి తీసుకుని రావాలనుకుంటున్నాము. అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, అవయవాలు లేని వికలాంగులకు డబ్బులు తీసుకొని (అర్ద టికెట్ అయినప్పటికీ ) బస్సులో ప్రయాణింప చేయడం ఎంతవరకు సమంజసం? ఆడబిడ్డలకు ఉచితంగా బస్సుప్రయాణం కల్పించడం పట్ల మాకు ఎటువంటి అభ్యంతరంలేదు. ఈ అంశాన్ని మేము 100% స్వాగతిస్తున్నాము. వారితో పాటు సమాజంలోని అన్ని వర్గాలలోనూ అత్యంత వెనుకబాటుకుగురై, జీవించడానికి అవసరమైన అతిముఖ్యమైన అవయవాలయిన కళ్ళు, కాళ్ళు, చేతులు కోల్పోయి, మానసిక వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సదుపాయం కల్పించడం సమాజంలోని దివ్యంగులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇదివరకే అర్థ టికెట్ రాయితీ పొందిన దివ్యాంగులు కు పూర్తి టికెట్ రాయితీ కల్పిస్తే ప్రభుత్వానికి మరింత దివ్యంగులు అండగా నిలుస్తారన్నారు. అందులోనూ అవయవాలు కోల్పోయిన దివ్యాంగులు అత్యవసరమైతే తప్ప సాధారణంగా బస్సు ప్రయాణాలు చేయడం తక్కువ. ఏవైనా వైద్యపరమైన చికిత్సలకు, విద్యా సంబంధమైన కార్యక్రమాలకు మాత్రమే బస్సు ప్రయాణాలు చేస్తారు. ఎన్నోసంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం, సేవాతత్పరుడు, మానవతావాది, విజనరీ లీడర్ గా పేరుపొందిన శ్రీ నారాచంద్రబాబునాయుడు గారు, చెప్పిన పథకాలే కాకుండా చెప్పని పథకాలు కూడా అమలు చేస్తూ రాష్ట్రంలోని దివ్యగులకీ మేలు చేకూరుస్తున్నాడనే అంశం ప్రజలలోకి తీసుకువెళ్లడం, ఈపరిస్థితుల్లో ప్రభుత్వానికి మరో సానుకూల అంశంగా చెప్పుకోవచ్చు. జనాభాలో 3 శాతం మాత్రమే ఉన్న దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి, లబ్ధి చేకూర్చడం వల్ల ప్రభుత్వానికి తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి విజయంలో దివ్యాంగుల పాత్ర ఉన్న విషయం మీ అందరికీ తెలుసు, ప్రతి సంక్షేమ పథకాల అమలులో దివ్యంగులకు భాగస్వామ్యం చేసే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కోరుచున్నాము, అందులో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ లో దివ్యకులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## పామూరు సర్కిల్ కార్యాలయంలో కనిగిరి డీఎస్పీ ఆధ్వర్యంలో క్రైమ్ రివ్యూ సమావేశం






**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 13)**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి డీఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ పామూరు సర్కిల్ కార్యాలయంలో సబ్ డివిజన్ క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలతో పెండింగ్ కేసుల పరిష్కారం, నేరాల నివారణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, కేసుల లిక్విడేషన్ పై సమీక్ష నిర్వహించారు. ప్రజల భద్రత కోసం స్పష్టమైన పోలీసింగ్, వేగవంతమైన దర్యాప్తు, నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ సూచించారు.

## చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)**

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా క్రీడా సంబరాలు పోటీలు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసే కార్యక్రమం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళి కృష్ణల చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. క్రికెట్ టోర్నమెంట్లో ప్రథమ బహుమతులు డి ఆర్ ఆర్ ఎం ఎం హై స్కూల్ స్కూల్, ద్వితీయ చైతన్య టెక్నో స్కూల్, తృతీయ నారాయణ ఒలంపియాడ్ లాయర్ పేట క్యాంపస్ స్కూల్ నాలుగో బహుమతి గుంటూరు ఆక్స్ఫర్డ్ స్కూల్ విదార్థులు గెలుపొందారు, ఫుట్ బాల్ టోర్నమెంట్ లో మొదటి స్థానం ఎన్ ఆర్ పేస్ స్కూల్ రెండవ బహుమత ఆర్ ఎం ఎం హై స్కూల్ గెలుపొందారు, శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా క్రికెట్, ఫుట్ బాల్ టోర్నమెంట్ స్ నీ నిర్వహించడం అభినందనీయం అని నిర్వహకులు జెసిఐ ఒంగోలు ప్రెసిడెంట్ మేడిశెట్టి సుబ్బారావు, సంక్రాంతి క్రికెట్ కమిటీ సెక్రెటరీ చిక్కాల కిరణ్ కుమార్లను ఎమ్మెల్యే అభినందించారు. మండవ మురళి కృష్ణ మాట్లాడుతూ ఆటలు ఆరోగ్యానికి ఎంతగానో దోహద పడతాయి అని, విద్యార్థులకు గేమ్స్ అనేవి నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు అడ్వకేట్ మన్నం సుధీర్ కుమార్, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, మాజీ ఆర్మీ కోణంశెట్టి చక్రవర్తి, పేస్ స్కూల్ డైరెక్టర్ నాగేశ్వరరావు, శ్రీ రామ్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ రాములరెడ్డి, ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మావతి, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపుకు అనుమతి




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 13)**

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపుకు అనుమతిస్తూ, రెండు వర్గాల ఆమోదంతో పనులు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మత్స్య శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ మలుపు పరిష్కార దిశగా లైన్ డిపార్ట్మెంటు, రైతు, మత్స్యశాఖ సంఘ సభ్యులతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం ఎం మాలకొండయ్య, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డ్యూటీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె .వెంకట మురళి మాట్లాడుతూ రొంపేరు కాలువ నుండి వరద నీటిని సముద్రంలోని పంపేందుకు కుడి ఎడమ కాలువలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కుడి కాలువ వేటపాలెం స్ట్రైట్ కట్టుగా, ఎడమ కాలువ ఈపురుపాలెం స్ట్రైట్ కట్టుగా పిలువబడుతుందని ఆయన అన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ పనులు 1969,1971 దశకంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ అనే దానిని పొలాలలోని కాలువ నీళ్లను సముద్రంలోనికి పంపడం కోసం ఉద్దేశించబడి నిర్మించబడిందని ఆయన తెలిపారు. ఆ ఉద్దేశంతోనే పట్టా పొలాలను ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా కొనుగోలు చేసి రైతులకు డబ్బు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. పొలాలు ముంపుకి గురికాకుండా ఉండే ఉద్దేశంతో నిర్మించడం జరిగిందన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ అయినప్పటికీ అందులో మత్స్యకారులు బోట్లు రాకపోకలు చేస్తు చేపలు పట్టుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొంతమంది రైతులు లాభాపేక్ష కొరకు రొయ్యల, చేపల సాగుకు ఉప్పునీరు, మంచినీరు కొరకు కాలువలు తవ్వగా అది మత్స్యకారులకు ఉపయోగకరంగా మారిందని ఆయన అన్నారు. అక్కడ భూములు విలువ లేకపోవడం వలన దాన్ని ఎవరు పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు భూమి రేట్లు పెరిగినందున, ఆ ప్రాంతంలో టూరిజం పెరగటం వలన ఇప్పుడు ఈ సమస్య తలెత్తిందని ఆయన అన్నారు. స్ట్రైట్ కట్ నిర్మాణంలో రైతు యొక్క 49 సెంట్లు భూమి కొట్టుకుపోయిందని తెలిపారు. అందులో కొంత పట్టా భూమి, డీకే భూమి ఉందన్నారు. డ్రైనేజీ శాఖ వారు కాలువ వారిదని, దానిని వంపు తిప్పడానికి వీలు లేదని తెలిపారని అన్నారు. ఈపుడుపాలెం స్ట్రైట్ కట్ కాలువ పై అడవి పాలెంలోని 7 గ్రామాలు, వాడరేవులోని 6 గ్రామాలు,593 బోట్లతో 1126 మంది సొసైటీ సభ్యులు, 13 గ్రామాలు, 1303 మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని ఆయన తెలిపారు. ఏ విషయంలో అయినా సమస్యలు వస్తుంటాయని, వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు పోవాలని ఆయన తెలిపారు. దీనికి పరిష్కారంలో రైతులను,మత్స్యకాలను దృష్టిలో పెట్టుకొని జెట్టి నిర్మాణానికి అనుమతి ఇస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాటిఫికేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామన్నారు. మత్స్యకారులను దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారం కోసం రైతులకు,మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా కొంతమేరకు ఈపుపాలెం స్ట్రైట్ కట్ కాలువను మలుపు తిప్పాలని ఆయన అన్నారు. కాలువను మలుపు తిప్పుటలో భూమి నష్టపోయిన రైతుకు మత్స్య శాఖ వారు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపి ల్యాండ్ కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాలన్నారు. డబ్బు ఏ రోజైతే రైతు ఖాతాలో జమవుతుందో ఆరోజు నుండి కాలువ వంపుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతు ఖాతాలో డబ్బులు తర్వాత వచ్చినా పర్వాలేదని వారి సమ్మతిని తెలిపిన యెడల ఈరోజు నుండే పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ వద్ద శాశ్వత పరిష్కారం కొరకు నిజాంపట్నంలో మాదిరిగా పెద్ద పెద్ద సిమెంటు దిమ్మెలను వేస్తూ, రెండు వైపులా రిటైనింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఆ రిటైనింగ్ కూడా శాస్త్రీయంగా తుఫాను గాని సునామీలను తట్టుకునే విధంగా నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ నిర్మాణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి 25 కోట్ల రూపాయలు వస్తుందని మత్స్య శాఖ కమిషనర్ తెలిపినట్లు ఆయన చెప్పారు. దీనిని ముందుకు తీసుకుపోవటం జరుగుతుందని ఆయన అన్నారు. డిపిఆర్ తయారుచేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామన్నారు. ఆ ప్రతిపాదనలను బాపట్ల, చీరాల శాసనసభ్యులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధిస్తామని ఆయన చెప్పారు. వాడరేవులో చేపల జట్టి నిర్మాణం కూడా డిపిఆర్ స్థాయిలో ఉందన్నారు. అది పూర్తయితే అందుబాటులోకి వస్తుందన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈపురుపాలెం స్ట్రైట్ కట్టు కాలువ కొంతమేర వంపుకు కావలసిన 1.13 సెంట్లు భూమికి సంబంధించి చట్ట ప్రకారం భూమి కోల్పోతున్న రైతుకు డబ్బు చెల్లిస్తామని, డబ్బు చెల్లింపుకు జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం నుండి డబ్బు తెప్పించడానికి ఈరోజు నుండే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొంతమేర వంపు పనులు చేపట్టడానికి ఈ రోజున సమ్మతి తెలుపవలసిందిగా స్థలం కోల్పోయిన రైతుని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కోరగా, ఆ రైతు దానికి సమ్మతించినట్లు ఆయన తెలిపారు. ఈరోజు నుండి మత్స్యశాఖ పడవల రాకపోకలకు చర్యలు తీసుకోవాలని, స్థలం కొరకు ప్రతిపాదనలతో పాటు, మత్స్య శాఖ నుండి డబ్బులు రైతు ఖాతాలో జమ చేయుటకు చర్యలు తీసుకోవాలని, జట్టి నిర్మాణానికి శంకుస్థాపన చేసి జట్టి నిర్మాణం చేపట్టాలని, రిటైనింగ్ కు ప్రతిపాదనలు పంపాలని ఆయన మత్స్యశాఖ అధికారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ ద్వారా మత్స్యకారులు వారి జీవనోపాధిని కొనసాగించటానికి హక్కు ఉండే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రైతులు కూడా ఎక్కడా ఇబ్బంది పడకుండా ఎక్కడైతే అలలు ఎక్కువగా వస్తాయో అక్కడ సముద్రంలో నేరుగా కాకుండా వంపు తీసుకొని వెళ్లే విధంగా రైతుకు డబ్బు చెల్లించి స్థలాన్ని విక్రయించాలని ఆయన అన్నారు. సముద్రంలోకి కనీసం 50 మీటర్లు వెళ్లే విధంగా సాంకేతికంగా డ్రాయింగ్ తయారు చేయాలని మత్స్య శాఖకు సూచించినట్లు ఆయన చెప్పారు. ఎవరికి ఇబ్బంది కలగకుండా, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా సీ మౌత్ దగ్గర కొంత వెడల్పు చేయుటకు డ్రాయింగ్, డిపి ఆర్ లు తయారుచేసి శాశ్వత పరిష్కారం చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ శాశ్వత పరిష్కారంలో ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగిన మత్స్యకారుల బోట్లు దెబ్బతినకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోవు రోజుల్లో ఈపురు పాలెం స్ట్రైట్ కట్ సమీపంలోని డ్రైనేజీ శాఖకు సంబంధించిన రెండు ఎకరాల భూమిని తీసుకొని మత్స్యకారుల బోట్లు మరమ్మత్తులు, వలలు అల్లుకోవడానికి, బోట్లు పెట్టుకోవడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎం ఎం మాలకొండయ్య మాట్లాడుతూ ప్రజల మధ్య వైవిధ్యాలు, సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరపై ఉందని ఆయన అన్నారు. ఏ ఒక వర్గానికి మంచి, మేలు చేయాలనే ఉద్దేశం లేదని ఆయన అన్నారు. ఎవరి సమస్యలను వారు వివరించారని, ఇరువర్గాలు ఒక నిర్ణయానికి రావాలని, ఎవరికి నష్టం కలకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ అనేది ఆనాడు రైతుల కోసం నిర్మించబడిందని ఆయన అన్నారు. మత్స్యకారులు ఆ ప్రాంతంలో నివసిస్తూ ఉండటం వలన అందులో జీవనోపాధి కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. చట్టాలు,నిబంధనల కంటే కూడా ఈ విషయంలో రెండు వర్గాల మధ్య ఇబ్బంది కలగకుండా, ఇరుపక్షాలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డ్యూటీ మాట్లాడుతూ, మత్స్యకారుల కోరిక మేరకు గతంలో వారిపై పెట్టిన కేసులను రద్దు చేశామని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇరువర్గాల మధ్య సమస్యను పరిష్కరించడానికి కొంత సమయం పడుతుందని, ఈ సమస్య రెండు మూడు రోజుల్లో పరిష్కారం అయ్యేది కాదని, ఇందుకు సంయమనం పాటించాలని ఆయన అన్నారు. ఏమైనా సమస్యలు ఏర్పడితే లా అండ్ ఆర్డర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమస్యలు ఉంటే నేరుగా వారి దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, మత్స్యశాఖ డిడి గాలి దేవుడు, డ్రైనేజీ ఎస్సీ మురళీకృష్ణ, సర్వే శాఖ ఏడి కనకరాజు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాఘవరెడ్డి, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, బాపట్ల ఎమ్మార్వో సలీమా, చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, మత్స్య శాఖ కమిటీ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర పంటల యాజమాన్యం పై ఆత్మ వారి రైతు శిక్షణ

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 13)**

మండలంలోని దాసరిపల్లి రైతు సేవా కేంద్రంలో ఆత్మ, ఒంగోలు వారి సహకారంతో సమగ్ర పంటల యాజమాన్యంపై వ్యవసాయ శాఖ రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు జనులుద్దీన్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సమగ్ర పంటల యాజమాన్యంలో భాగంగా తెగుళ్లను తట్టుకునే మేలైన వంగడాలను ఎంచుకొని ప్యాకెట్ విత్తనాలను మాత్రమే వాడాలన్నారు. ప్యాకెట్ చేయని విడి విత్తనాలను రైతులు వాడినట్లయితే కల్తీ సమస్యతో పాటు అనేక పురుగులు తెగుళ్ల సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. సూక్ష్మధాతు లోప నివారణకు ఎకరానికి 25 కిలోల జింక్ సల్ఫేట్ చివరి దుక్కి లో వేసుకున్నట్లయితే అధిక దిగుబడులు ఆశించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవికుమార్ పలు పంటలలో ఆచరించవలసిన సమగ్ర కలుపు మరియు సస్యరక్షణ చర్యలను వివరించారు. అలాగే నిమ్మ తోటలలో చేపట్టవలసిన పలు సమగ్ర యాజమాన్య పద్ధతులను ఉద్యాన శాఖ అధికారిని విష్ణుప్రియ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముప్పలపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ అధికారులు సూచించిన విత్తన శుద్ధి విధానాన్ని రైతులందరూ తప్పక ఆచరించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులందరూ అవగాహనతో మేలైన యాజమాన్య పద్ధతులను పాటించినట్లయితే తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులను సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాయం తిరుపతిరెడ్డి, రెడ్డెం తిరుపతి రెడ్డి, కాటేపల్లి ఆవులయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు ఖదీర్, రవి రాజశేఖర్, సుమన్ సుకుమార్, నాగరాజు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సూపర్ పవర్ దేశంగా భారతదేశం

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 13)

భారతదేశం 2070 నాటికి సూపర్ పవర్ దేశంగా తయారవుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం బాపట్ల కలెక్టరేట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జిల్లా కలెక్టర్ వెంకటమురళి, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమెరికా, చైనా అగ్ర దేశాల తర్వాత ఆర్థిక ప్రగతిలో భారతదేశం మూడో స్థానంలో నిలుస్తుందన్నారు. భారతదేశం 2047 నాటికి అభివృద్ధి సాధించే దిశగా ప్రధానమంత్రి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో 15 లక్షల మంది జనాభా ఉన్నారని జాతి సమైక్యతకు చిహ్నంగా ప్రతి ఒక్కరు ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన చెప్పారు. ఈనెల 15వ తేదీన జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారని చెప్పారు. ఈనెల 15వ తేదీన పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రజలందరూ హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆగస్టు 15న 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా పండుగను ప్రతి ఒక్కరు జరుపు కోవాలని పిలుపునిచ్చారు. భారత దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య ప్రాధాన్యత, విలువలను ప్రతి ఒక్కరికి తెలియ జేయాలని ఆయన కోరారు. భారతదేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ ర్యాలీలో జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, ఎక్సైజ్ శాఖ ఈఎస్ వెంకటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, తహసిల్దార్ సలీమా, తదితరులు పాల్గొన్నారు.





# మాంటిస్సోరి స్కూల్లో ఉత్సాహంగా విద్యార్థి సంఘ ఎన్నికలు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)

ఒంగోలు మాంటిస్సోరి స్కూల్లో విద్యార్థుల నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం, ప్రజాస్వామ్య విలువలను చిన్నప్పటి నుండే పరిచయం చేయడం లక్ష్యంగా ప్రత్యేక ఎన్నికలు నిర్వహించబడ్డాయి. స్థానిక ఎన్నికల తరహాలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పదవుల కోసం బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ జరిగింది. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మొత్తం 1,026 మంది విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థుల ప్రచారం, మేనిఫెస్టో సమర్పణ, ఓటింగ్, ఓట్ల లెక్కింపు వంటి అన్ని దశలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలు, బాధ్యతాయుతమైన ఆలోచన, సమానత్వ భావన పెంపొందుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ నూరుద్దీన్ తెలిపారు. "పిల్లలకు చిన్నతనం నుండే ప్రజాస్వామ్యం ప్రాముఖ్యత అర్థమయ్యేలా చేయడం మా లక్ష్యం" అని పాఠశాల డైరెక్టర్ శబరినాథ్ పేర్కొన్నారు. ఎన్నికల సజావుగా నిర్వహణకు అకడమిక్ కోఆర్డినేటర్ సులోచన గ్లోరి, ఉపాధ్యాయులు కొండయ్య, అపర్ణ, జె.సి. కమల్, లక్ష్మీనారాయణ, రవీంద్ర కీలక పాత్ర పోషించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజీవ్ గృహకల్ప కాలనీలో రోడ్లు జలమయం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)

తుఫాన్ ప్రభావంతో ఒంగోలు నగరంలో కురుస్తున్న వర్షాలకు రాజీవ్ గృహకల్ప కాలనీలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. నీరు వెళ్లేందుకు కాలువలు లేక వర్షం నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో స్థానికులు బయటికి రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, మున్సిపల్ సిబ్బంది కనీసం కాలవలు తీసి వర్షం నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పాత బిల్లుల చెల్లింపులకు ప్రభుత్వం అనుమతి

## టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఆగస్టు 13)

యర్రగొండపాలెం నియోజకవర్గంలో గతంలో ఉపాధి హామీ నిధులతో చేసిన అభివృద్ధి పనులకు వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేసిందని, దీనిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లడంతో సీఎం సానుకూలంగా స్పందించి ఉపాధి హామీ ద్వారా గతంలో వైసీపీ ప్రభుత్వం ఆపిన బిల్లులన్నిటికీ శాంక్షన్ చేయించేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ, ఇంజినీరింగ్ శాఖ అధికారులతో టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి నిర్ణయం హర్షనీయం అని, నిలిచిపోయిన పెండింగ్ బిల్లులను గుర్తించి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఇరిగేషన్ శాఖతో మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ప్రజలకు అప్రమత్తంగా వ్యవహరించాలని అదే విధంగా చెరువులలో నీటి నిల్వపై దృష్టి సారించి వర్షపు నీటిని వడిసిపట్టాలని, భవిష్యత్తులో నీటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడిఓ నిర్మలాదేవి ఎంపీడీవో బి శ్రీనివాసులు ఉపాధి హామీ పథకం ఎపిఓ శైలజ వివిధ మండలల అధికారులు పాల్గొన్నారు.

# ఉడా ఛైర్మన్ షేక్ రియాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 13)

ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ గా నియమితులైన సందర్భంగా బుధవారం మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాలో హై అలర్ట్

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు, స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల, ఆగస్టు 13)

భారీ వర్షాలు, వరదల హెచ్చరికల నేపథ్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లాలో హై అలెర్ట్ ప్రకటించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందే విధంగా కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ నంబర్లు ప్రకటించారు. బాపట్ల కలెక్టరేట్ కంట్రోల్ రూమ్: టోల్ ఫ్రీ :1077, సెల్: 9711077372, రేపల్లె ఆర్డీవో కంట్రోల్ రూమ్: సెల్: 8648293795, కొల్లూరు ఎంఆర్వో కంట్రోల్ రూమ్: సెల్ : 7794894544, బట్టిప్రోలు ఎంఆర్వో కంట్రోల్ రూమ్: - 83319 13995, 8712655931, జిల్లా కలెక్టర్ అధికారులకు, ప్రజలకు ముఖ్య సూచనలు చేసారు. అధిక వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ సిబ్బందికి సెలవులు రద్దు, అందరూ విధుల్లో ఉండాలి. జిల్లాలో గత వరదల అనుభవం ఆధారంగా ముందస్తు చర్యలు ఇప్పటికే చేపట్టాం. గర్భిణులు, వృద్ధులు, మంచం పట్టిన రోగుల వివరాలు సేకరణ , రక్షణ చర్యలకు అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ముందస్తుగా అధికారులు సూచించిన సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలి. లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రైతులు పొలాలకు వెళ్ళరాదు. అవసరమైతే పాఠశాలలను పునరావాస కేంద్రాలుగా మార్చాలి. ఎవరూ వరద నీటిలో ప్రయాణం చేయరాదు. తడి ప్రదేశాల్లో విద్యుత్ పరికరాలను తాకరాదు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదు. రహదారులపై చెట్లు, విద్యుత్ తీగలు పడినచో వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్లను 24 గంటలు అందుబాటులో ఉంచాలి. గర్భిణులు, చిన్న పిల్లలు, వృద్ధుల ఆరోగ్య పరీక్షలకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సర్వీసులను వెంటనే వినియోగించుకోవాలి

# పాత బిల్లులు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వం

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 13)

అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న వారికి పాత బిల్లులు చెల్లించి ఆదుకునేందుకు నిర్ణయం తీసుకున్న మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. ఎంఎన్ఆర్ఇజిఎస్ అధికారులు సిబ్బందితో బుధవారం ఉదయం చీఫ్ విప్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి పాల్గొని మాట్లాడారు. 2014-2019 మధ్యకాలంలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, కల్వర్టులు, డంపింగ్ యార్డులు, గోకుల షెడ్లు పలు అభివృద్ధి పనులు చేసినవారికి అరాచక వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థికంగా నష్టపోయి అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వారి కష్టాలను నష్టాలను తెలుసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు స్పందించి పాత బిల్లులు చెల్లించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పాత బిల్లులు చెల్లించుటకు వెంటనే వాటి వివరాలు పంపవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినట్టు వివరించారు. పల్నాడు జిల్లాలో మొత్తం 3904 పనులకు 80 కోట్లకు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందని, వినుకొండ నియోజకవర్గం లో జరిగిన 1054 పనులకు సంబంధించి 26 కోట్ల 72 లక్షల బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం బిల్లులు రావలసిన వారు ఆయా మండలాల పంచాయతీరాజ్ ఏఈ, ఎంఎన్ఆర్ఇజిఎస్ ఏపీవోలను సంప్రదించి చేసిన వర్క్ ఐడి నెంబర్ పెండింగ్ బిల్లు లిస్టులో పరిశీలించి లిస్టులో లేనియెడల వెంటనే నమోదు చేయించుకోవాల్సిందిగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కోరారు. సమావేశానికి పలనాడు జిల్లా ద్వామ పిడి సిద్ధ. లింగమూర్తి, ఏపీడి బూసిరెడ్డి, ఎంఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, బ్లెండర్లు పాల్గొన్నారు.




# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 13)

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాబోయే మూడు రోజులు అధిక వర్షపాతం నమోదు అవుతుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో కొండపి మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శీలం శ్రీనివాసరావు తెలిపారు. అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉన్నందున, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అట్లేరు మూసి నదీ పరివాహక ప్రాంతాలలో సప్తలపై నీరు ప్రవహిస్తుంటే వాహనదారులు వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలని మండల ప్రజలకు పలు సూచనలు జారీ చేశారు.